Bhavani Publication Trust

https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక



కావలెను

ప్రజాతీర్పు The people's Verdict తెలుగు జాతీయ దినపత్రిక

The Largest Circulated Telugu Fortnightly

సామాజిక, రాజకీయాలపై అవగాహన ఉన్న ఉత్సహావంతులైన యువకులు జర్నలిస్టులుగా ఎదిగే గొప్ప సదావకాశం..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు పొందిన ప్రజాతీర్పు దినపత్రికలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, కంట్రిబ్యూటర్లు, అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్లు, సర్క్యూలేషన్ ఇన్‌చార్జిలు కావలెను

వెంటనే కావలెను
- బ్యూరో ఇన్‌చార్జిలు
- ఆర్‌సి ఇన్‌చార్జిలు
- స్టాఫ్ రిపోర్టర్లు
- మండల రిపోర్టర్లు

అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును

ఆసక్తి ఉన్న వారు మీ పూర్తి బయోడేటా ఈ వాట్సాప్ నంబర్‌కు పంపగలరు

8309979541, 9885353018, 9494659622



సంపుటి : 26 | సంచిక : 240 | హైదరాబాద్ | మంగళవారం 14 జూలై 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR


# 'ముందస్తు' వ్యూహం..!





తెలంగాణ ఏర్పడిన పదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ వద్ద పొలిటికల్ వార్ సీట్ల లెక్కల వరకు చేరింది. రాష్ట్రంపై పట్టుకోల్పోకూడదని.. మళ్లీ తామే అధికారంలోకి వస్తామని కాంగ్రెస్ ముఖ్యంగా సీఎం రేవంత్‌రెడ్డి ధీమాగా చెబుతున్నారు. రాష్ట్రంలో కోల్పోయిన వైభవాన్ని తిరిగి తెచ్చుకునేందుకు.. అధికార కాంగ్రెస్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గట్టిగా చెబుతున్నారు.

- రేవంత్.. కేటీఆర్ మధ్య సీట్ల వార్
- ఎవరి లెక్కల్లో వారు..
- బీఆర్ఎస్ 78.. కాంగ్రెస్ 117..
- క్యాడర్‌లో జోష్ నింపేందుకేనా?
- ఎన్నికలకు ఇంకా రెండేళ్లు
- చివరికి ఓటరు ఎటువైపో..?

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

ఇందుకోసం ఆయన స్వయంగా సీఎం చేయించుకున్న సర్వేలోనే బీఆర్ఎస్‌కు 78 సీట్లు వస్తాయని తేలిందని సంచలన ప్రకటన చేశారు. దీనికి కౌంటర్‌గా సీఎం రేవంత్‌రెడ్డి డీలిమిటేషన్‌లో పెరిగే సీట్లతో కలుపుకొని 117 సీట్లు సాధించి కాంగ్రెస్ తిరిగి అధికారం చేపడుతుందని ప్రకటించారు. ఈ ఇద్దరు నేతల ప్రకటనల వెనుక లోతైన రాజకీయ వ్యూహాలు, క్యాడర్‌లో భరోసా నింపే ప్రయత్నాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

### ఇద్దరిలోనూ అదే ధీమా

వరుసగా అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పరాజయం పాలవడం.. కీలక నేతలు పార్టీ వీడిపోతుండటంతో బీఆర్ఎస్


- మిగతా 2వ పేజీలో




## రేవంత్‌రెడ్డి తెలంగాణ జలద్రోహి!

- చంద్రబాబుకు తొత్తుగా మారి రాష్ట్ర భవిష్యత్తు తాకట్టు
- అక్రమ ప్రాజెక్ట్‌లను ఆపే సామర్థ్యం ఈ సర్కార్‌కు లేదు
- సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసినా బుద్ధి మారదా ?
- మాజీ మంత్రి హరీశ్‌రావు ఫైర్


-2లో





## నౌకల నుంచి టోల్ ఫీజు!

- సురక్షిత ప్రయాణానికి ఈ రుసుము తప్పదు
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్
- అమెరికా, ఇరాన్ మధ్య కొనసాగిన దాడులు

దుబాయ్: ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హోర్మూజ్ జలసంధిపై పట్టుకోసం అమెరికా, ఇరాన్ తీవ్రంగా పోటీ పడుతున్నాయి. ఈ జలమార్గం ప్రస్తుతం తమ ఆధీనంలోనే ఉన్నట్లు అమెరికా ప్రకటించగా, ఇరాన్ ఖండించింది. హోర్మూజ్‌పై తామే పూర్తిస్థాయిలో పట్టు బిగించాయని తేల్చిచెప్పింది. గత నెలలో కుదిరిన మధ్యంతర శాంతి ఒప్పందం ప్రకారం జలసంధి గుండా జరిగే రాకపోకలను నియంత్రించడానికి, నౌకల నుంచి అవసరమైతే రుసుములు వసూలు చేయడానికి తమకు హక్కు ఉన్నట్లు ఇరాన్ చెబుతోంది. దీన్ని అమెరికాతోపాటు ఇతర దేశాలు వ్యతిరేకిస్తున్నాయి.

### ముమ్మాటికీ మా భూభాగమే: ఐఆర్‌జీసీ

సోమవారం ఇరాన్‌లోని గగనతల రక్షణ వ్యవస్థలు, రాడార్ కేంద్రాలు, క్షిపణి, డ్రోన్ పరికరాలు, చిన్న పడవలు


- మిగతా 2వ పేజీలో


# ఇదేంటి 'సర్'..!

## ప్రహసనంగా ప్రక్రియ.. ఓటర్లలో గందరగోళం

రాష్ట్రంలో ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ చాలా ప్రహసనంగా సాగుతోంది. 2002 ఓటరు జాబితాతోనే కొత్త చిక్కులు వచ్చాయని ఓటర్లు గగ్గోలు పెడుతున్నారు. నాటి ఓటరు లిస్టు ప్రకారం మ్యాపింగ్ చేయాల్సి ఉండగా.. చాలా మందికి ఓటు హక్కు లేదని తెలుస్తోంది. వివరాలు చూపించకపోవడంతో ఓటర్లు గందరగోళానికి గురవుతున్నారు.



- బీఎల్‌ఓల నిర్లక్ష్యం
- ఫారం ఎలా నింపాలో తెలియక పరేషాన్
- ముంచుకొస్తున్న గడువుతో ఆందోళన

(ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా)

నాటి మ్యాపింగ్ ప్రకారం తమ పేరెంట్స్‌కు ఓటు హక్కు ఎక్కడ ఉంది? పోలింగ్ బూత్ ఎక్కడ? ఏ వార్డు? అనేది తెలియక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు బూత్ లెవల్‌ఆఫీసర్స్(బీఎల్‌ఓల) నిర్లక్ష్యంతో ఎస్ఐఆర్ ప్రక్రియ ఆలస్యమవుతోంది. ఇంకా అనేక మంది ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలే అందలేదు. ఎన్నికల సంఘం మాత్రం లెక్కల్లో 99 శాతం ఫారాలు పంపిణీ చేసినట్లుగా చెబుతోంది. ఓటరుగా తమ పేరు జాబితాలో ఉండాలనే ఉద్దేశంతో ప్రజలు.. తమ బీఎల్ఓ పేరు, అడ్రసు, ఫోన్నెంబర్, ఆయన ఉండే ఇల్లు వంటి వివరాలు తెలుసుకొని మరీ ఎన్యూమరేషన్ ఫారాలను తీసుకుంటున్నారు. పారదర్శకంగా ఫారాల పంపిణీ జరగకపోవడంతో ఓటర్లు ఎన్నికల సంఘం, ఉన్నతాధికారుల పనితీరుపై తీవ్రస్థాయిలో విరుచుకపడుతున్నారు.

### ఓటరు జాబితాతో సమస్య..

చాలా మందికి 2002లో తమ ఓటు ఎక్కడుందనేది తెలీదు. ఏ పోలింగ్‌బూత్‌లో ఉందో కనుక్కోవడం గగనంగా


- మిగతా 2వ పేజీలో




## 'కాళేశ్వరం'పై కాంగ్రెస్‌ది నేరపూరిత నిర్లక్ష్యం

- ఎల్లంపల్లి ఎండిపోతే హైదరాబాద్‌కూ జలగండం
- కేటీఆర్ ధ్వజం
- దిగువ మానేరు సందర్శన


-2లో




## దర్యాప్తు నివేదిక సమర్పించండి

- 'సిట్'కు సుప్రీం కోర్టు ఆదేశం
- అయోధ్య ఆలయ నిధుల గోల్‌మాల్‌పై కీలక నిర్ణయం

న్యూఢిల్లీ, జూలై 13: అయోధ్యరామ్‌మందిర నిధుల దుర్వినియోగం కేసులో ఇప్పటివరకు చేపట్టిన దర్యాప్తుపై నివేదిక ఇవ్వాలని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) సుప్రీం కోర్టు ఆదేశించింది. నివేదికలో సిట్ సభ్యుల పేర్లు కూడా ఉండాలనీ సూచించింది. అలాగే, నిధుల దుర్వినియోగంపై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ)తో దర్యాప్తు చేయించాలని అడ్వొకేట్ నరేంద్రకుమార్ గోస్వామి దాఖలు చేసిన పిటిషన్‌పై స్పందించాలని కేంద్ర ప్రభుత్వం, ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వంతోపాటు శ్రీరామజన్మభూమి ట్రస్ట్‌కు నోటీసులు జారీ చేసింది. సీబీఐ దర్యాప్తు చేపట్టాలని దాఖలైన పిటషన్లపై సోమవారం సుప్రీంకోర్టు ప్రధాన


- మిగతా 2వ పేజీలో




## రగులుతున్న పశ్చిమాసియా

- ఇరాన్- అమెరికా మధ్య భీకర పోరు
- గల్ఫ్ దేశాల్లోని అగ్రరాజ్య స్థావరాలు
- ఇరాన్ టార్గెట్
- ఇరాన్‌లోని క్షిపణి, వైమానిక వ్యవస్థలపై అమెరికా క్షిపణులు
- పలు నగరాలపై బాంబుల వర్షం..
- పలువురి మృతి


-2లో





# 'ముందస్తు' వ్యూహం..!

(మొదటి పేజీ తరువాయి)

కేడర్ కొంత కన్‌ఫ్యూజన్‌లో పడింది. ఇలాంటి తరుణంలో పార్టీ శ్రేణులకు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లకు ధైర్యం కల్పించడం కేటీఆర్‌కు అత్యంత అవసరం. అందుకే, కాంగ్రెస్ ప్రభుత్వం సగం పదవీకాలం ముగిసేసరికే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని, ఇంటెలిజెన్స్ వర్గాలు, ప్రభుత్వ అంతర్గత సర్వేల ప్రకారం ఇప్పటికిప్పుడు ఎన్నికలొస్తే బీఆర్ఎస్ 78 సీట్లతో మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని కేటీఆర్ ప్రకటించారు. ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారనే వాతావరణాన్ని సృష్టించడం ద్వారా.. పార్టీ ఫిరాయింపులకు బ్రేక్ వేయడంతోపాటు క్షేత్రస్థాయి క్యాడర్‌లో సరికొత్త ఉత్సాహాన్ని నింపాలనేది కేటీఆర్ ప్రధాన వ్యూహంగా కనిపిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ ఒడ్డి కూడా అంతే వ్యూహాత్మకంగా వ్యవహరించారు. భవిష్యత్తులో నియోజకవర్గాల సంఖ్య 119 నుండి 182కి పెరుగుతుందని అంచనా వేస్తూ.. అందులో కాంగ్రెస్ 117 సీట్లు క్లీన్ స్వీప్ చేస్తుందని జోస్యం చెప్పారు. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న ఫేక్ సర్వేల ప్రచారాన్ని తిప్పికొట్టడానికి ఆయన ఈ మైండ్ గేమ్‌ను ఎంచుకున్నారు. ఆరు గ్యారెంటీలు, రుణమాఫీ, రైతు భరోసా నిధుల విడుదల వంటి సంక్షేమ పథకాల ద్వారా ప్రజాధారణ తమకే ఉందని నిరూపించే ప్రయత్నం చేశారు. 36 నెలల ముందే ఫలితాలను ఊహిస్తున్నానంటూ రేవంత్ చేసిన వ్యాఖ్యలు పాలనాపరమైన లోపాలపై వస్తున్న విమర్శల నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికేనని విశ్లేషకులు భావిస్తున్నారు. ఎవరి లెక్కలు ఎలా ఉన్నా.. వచ్చే ఎన్నికల కోసం ఇరుపక్షాల నేతలు చేసుకుంటున్న వ్యాఖ్యలు.. రాజకీయ సవాళ్లు అప్పుడే ఎన్నికల వాతావరణాన్ని తీసుకువస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యాలు, రైతు బంధు నిధుల ఆలస్యం వంటి అంశాలపై కాంగ్రెస్‌ను ఇబ్బంది పెట్టేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. కాంగ్రెస్ సైతం గత ప్రభుత్వం అవినీతి వల్లే కాళేశ్వరం కూలేశ్వరంగా మారిందని, వారు చేసిన తప్పులు సరిదిద్దేందుకు తాము కష్టపడుతున్నామని చెబుతోంది. ఎన్నికలకు ఇంకా సమయం ఉన్న నేపథ్యంలో మరి ఓటర్లు ఏం చేస్తారో వేచి చూడాల్సిందే.

# నౌకల నుంచి టోల్ ఫీజు!

(మొదటి పేజీ తరువాయి)

సహా పదుల సంఖ్యలో లక్ష్యాలపై అమెరికా దాడులు చేసింది. హార్మూజ్‌గన్, ఖుజెస్తాన్, మర్కాజీ తదితర ప్రాంతాల్లో అమెరికా దాడులు చేసిందని, ఈ దాడుల్లో ఇద్దరు మరణించారని ఇరాన్ పేర్కొంది. సిస్తాన్, బలుచిస్తాన్ ప్రావిన్స్‌ల్లోనూ దాడులు జరిగాయి. యుద్ధానికి ముందు ఉన్నట్లుగా జలసంధిని తెరిచి ఉంచాలని యూరోపియన్ యూనియన్ అగ్రశ్రేణి దౌత్యవేత్త కాజా కల్లాస్ పిలుపునిచ్చారు. జలసంధి కోసం ఇరాన్ పోరాడుతుందని ఇరాన్ సుప్రీంలీడర్ సలహాదారు మహమ్మద్ మొఖ్బర్ తేల్చిచెప్పారు. భవిష్యత్తులో ఇరాన్ నౌకల రాకపోకల కోసం శత్రువుకు కప్పం చెల్లించాల్సిన అవసరం రాకుండా ఉండేందుకు హార్మూజ్‌ను కాపాడుకుంటున్నామన్నారు. "హార్మూజ్ జలసంధి ముమ్మాటికీ మా భూభాగమే. ప్రపంచంలోని మరోవైపు నుంచి వస్తున్న దుష్ట సైన్యం, శిశువులను హత్య సైన్యం ఇందులో జోక్యం చేసుకోవడాన్ని మేము సహించం"అని ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కోర్ హెచ్చరించింది.

### గల్ఫ్ దేశాల్లో సైరన్ల మోత

గల్ఫ్ ప్రాంతంలో అమెరికా మిత్రదేశాలపై ఇరాన్ సైన్యం సోమవారం సైతం దాడులకు దిగింది. బహ్రెయిన్, కువైట్, జోర్డాన్ తదితర దేశాల్లో భారీగా సైరన్ల శబ్దాలు వినిపించాయి. ప్రజలు సురక్షిత ప్రాతాలకు వెళ్లిపోవాలని బహ్రెయిన్ ప్రభుత్వం సూచించింది. ఇరాన్ ప్రయోగించిన క్షిపణులను మధ్యలోనే అడ్డుకున్నట్లు కువైట్ ప్రకటించింది. ఇరాన్‌కు చెందిన నాలుగు క్షిపణులను కూల్చివేశామని జోర్డాన్ పేర్కొంది. ఇరాన్ దాడుల్లో తమకు ఎలాంటి నష్టం వాటిల్లలేదని తెలియజేసింది.

### 20 శాతం సుంకం విధిస్తాం

ఆదివారం జరిగిన సమావేశంలో 'అన్నింటికీ అంగీకారం' కుదిరిందని ట్రంప్ చెప్పారు. జలసంధిలో ఇరాన్‌పై దిగ్బంధనాన్ని పునరుద్ధరిస్తున్నామని, సురక్షిత ప్రయాణానికి నౌకల నుంచి రుసుము(టోల్ ఫీజు) వసూలు చేస్తామని ప్రకటించారు.

# దర్యాప్తు నివేదిక సమర్పించండి

(మొదటి పేజీ తరువాయి)

న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని జస్టిస్ జాయ్‌మల్య బాగ్చీ, జస్టిస్ మోహనతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. తొలుత ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తన వాదనలు వినిపించారు. దర్యాప్తునకు సంబంధించిన స్టేటస్ కో నివేదికను సీల్డ్ కవర్‌లో న్యాయస్థానానికి సమర్పిస్తామని తెలిపారు. నిధుల దుర్వినియోగం విషయంలో శ్రీరామజన్మభూమి ట్రస్ట్‌కు నోటీసులు జారీ చేయడాన్ని కాస్త వాయిదా వేయాలని కోరగా, ధర్మాసనం అందుకు నిరాకరించింది. అలాగే, ఈనెల 20లోపు సిట్ నివేదిక సమర్పించాలని ఆదేశిస్తూ, అదే రోజుకు విచారణను వాయిదా వేసింది.

# ఇదేంటి 'సర్'..!

(మొదటి పేజీ తరువాయి)

మారింది. సాంకేతిక పరిజ్ఞానం అంతగా తెలియని వారి కష్టాలు అంతా ఇంతా కాదు. అప్పుడు వారున్న నియోజకవర్గం, పోలింగ్‌బూత ఎక్కడో ఉందో తెలియక, గుర్తుచేసుకోలేక నానాఅవస్థలు పడుతున్నారు. కిరాయి ఇళ్లల్లో ఉండేవారు మారుతూనే ఉంటారు. అలాంటి వారికి నాటి ఓటరుజాబితా మ్యాపింగ్ ఇప్పుడు ఎలా తెలుస్తుంది. నాడు ఓటు వేసామో లేదో కూడా కొందరికి గుర్తులేదని చెబుతున్నారు. ఉద్యోగాలు, వ్యాపారాలు చేసుకునే వారు ఒకే దగ్గర ఉండకపోవడంతో ఇలాంటి సమస్యలు వస్తున్నాయని తెలిసింది. ఎస్ఐఆర్‌లో భాగంగా ఓటర్లు 2002 ఓటరు జాబితాను మ్యాపింగ్చేయాల్సి ఉంటుంది. ఇది 'సర్' ప్రాథమిక నిబంధన. అయితే, ముఖ్యంగా పట్టణాల్లో ఉన్న ఓటర్లే తమ పేర్లు చూపించడం లేదని, ఎన్యూమరేషన్ ఫారాలు రాలేదని, వచ్చినా ఎలా ఫారమ్ ఫిల్ చేయాలో తెలీక ఇబ్బందులు పడుతున్నారు.

### ముంచుకొస్తున్న గడువు

ఈ నెల 24తో ఎన్యూమరేషన్ గడువు ముగియనుంది. కానీ ఇంకా ఫారాలే అందకపోవడంతో ఓటర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఎన్నికల సంఘం ఉన్నతాధికారులు మాత్రం అంతా సాఫీగా నడుస్తోందని చెబుతూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. కొందరు ఓటర్లు బీఎల్ఓల మీద మండిపడుతుండగా.. మరోవైపు బీఎల్ఓలు ఓటర్లను హెచ్చరిస్తున్నట్టుగా తెలిసింది. ఎన్యూమరేషన్ ఫారం పూర్తి చేసి ఇస్తేనే ఓటు హక్కు ఉంటుందని, లేదంటే భారత పౌరులు కాకుండా పోతారంటూ హెచ్చరిస్తున్నట్టు తెలిసింది. కొందరు ఓటర్లు 2002 ఓటరు జాబితాలో తమ పేర్లు దొరక్క ఇబ్బందులు పడుతూ ఎన్యూమరేషన్ ఫారాన్ని నింపి ఇవ్వడం లేదని సమాచారం. ఇదే విషయాన్ని బీఎల్ఓల దృష్టికి తీసుకెళ్తే.. ఫారమ్ ఇవ్వని వారికి ఓటు హక్కు రద్దు అవుతుందని, భారతీయులుగా ఇకపై గుర్తించబోరని హెచ్చరిస్తున్నట్టుగా తెలుస్తోంది.

### మ్యాపింగ్ లేకపోయినా ఫారమ్స్ నింపొచ్చు!

2002 ఓటరు జాబితా ప్రకారం ఎన్నికల అధికారులు మ్యాపింగ్ చేస్తే తమ ఓటు హక్కుపై భరోసా ఉంటుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. అయితే, మ్యాపింగ్ లేకపోయినా ఎన్యూమరేషన్ ఫారాన్ని ఇవ్వవచ్చని అధికారులు సూచిస్తున్నారు. మ్యాపింగ్ కానీ ఓటర్ల వివరాలను మరో జాబితాగా రూపొందించి ప్రచురిస్తామని పేర్కొంటున్నారు. కానీ, వీరు భారతీయులనే విషయాన్ని నిరూపించుకోవాల్సి ఉంటుందని తెలిపారు. దీనికోసం ఎన్నికల సంఘం సూచించిన 12 రకాల పత్రాల్లో ఏదైనా ఒకదానిని సమర్పించాల్సి ఉంటుంది. ఆ పత్రాలు సరియైనవో కావో ఎన్నికల సంఘం అధికారులు విచారణ చేసి అప్పుడు వారి ఓటు హక్కును పునరుద్ధరిస్తారు. సరియైన డాక్యుమెంట్స్ సమర్పించకుంటే ఓటును తొలగించే అవకాశం ఉంటుంది. కాగా, మ్యాపింగ్ చేసుకోవడమే ఉత్తమమని ఎన్నికల సంఘం అధికారులు చెబుతున్నారు.

# రేవంత్‌రెడ్డి తెలంగాణ జలద్రోహి!

## చంద్రబాబుకు తొత్తుగా మారి రాష్ట్ర భవిష్యత్తు తాకట్టు

- అక్రమ ప్రాజెక్ట్‌లను ఆపే సామర్థ్యం ఈ సర్కార్‌కు లేదు
- సుప్రీం మొట్టికాయలు వేసినా బుద్ధి మారదా ?
- మాజీ మంత్రి హరీశ్‌రావు ఫైర్



సంగారెడ్డి, జూలై 13 : ఏపీ సీఎం చంద్రబాబుతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కుమ్మక్కై తెలంగాణ ఉద్యమ ద్రోహిగానే కాకుండా జల ద్రోహిగా మారాడని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సో మవారం ఆయన సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ అక్ర మ ప్రాజెక్టులను ఆపే సామర్థ్యం ఈ ప్రభుత్వానికి లేదని, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ సహా ఏపీ అక్రమ ప్రాజెక్టులపై బీఆర్ఎస్ ప్రభుత్వం స్టే తెచ్చిందన్నారు. చంద్రబాబుతో అంతర్గత ఒప్పందం చేసుకుని తెలంగాణ నీటి ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారని హరీశ్‌రావు విమర్శించారు. దేశంలోనే ఇంత లోపభూయిష్టమైన సూట్ మరొకటి ఉండదని, బనకచర్ల విషయంలో బీఆర్ఎస్ ప్రతిసారి హెచ్చరిస్తూనే ఉన్నా రేవంత్ సర్కార్ పట్టించుకోలేద న్నారు. ఢిల్లీలో జరుగుతున్న ఇరిగేషన్ అధికారుల సమావేశాల వివరాలు బయట పెట్టాల ని, అలాగే కర్ణాటకలో ముగ్గురు సీఎంల సమావేశంలో ఏం జరిగిందో ప్రజలకు వెల్లడించాల ని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. పాలమూరుకు ఎన్వోసీ తెస్తానని తెలంగాణ నీటి హక్కు లను తాకట్టు పెడుతున్నారని, పాలమూరుకు కేటాయించిన 90 టీఎంసీల నీళ్లు తెలంగాణ హక్కు అని ఇందుకు ఎన్వోసీ అవసరం లేదన్నారు. పోలవరం ఇంటర్ లింకింగ్‌కు అనుమ తిస్తే తెలంగాణ నీటి ప్రయోజనాలకు విఘా తం కలుగుతుందన్నారు. ఇదంతా తెలిసి కూడా రేవంత్ దొంగచాటు వ్యవహారం చేస్తున్నాడని ఆరోపించారు. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందో, నల్లమల ఎక్కడుందో కూడా ప్రభుత్వానికి తెలియదని, ఆదిత్యనాథ్ దాస్ మాటలు విని తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతీస్తే ఊరుకోమని హరీశ్‌రావు హెచ్చరించారు. గతంతో ఉత్తమ్ కుమార్ రెడ్డి సూట్ వేసుకుని సుప్రీంకోర్టుకు వెళ్లారు... ఇప్పుడు ఎందుకు సూట్ వేసుకొని వెళ్ళలేదో చెప్పాలన్నారు.బీఆర్ఎస్ గట్టిగా ప్రశ్నించిన తర్వాతే దేవాదుల వద్దకు వెళ్లారని, మోటార్లు ఆన్ చేశారని గుర్తు చేశారు. భట్టి విక్రమార్క దేవాదులపై తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు చేస్తున్నారని హరీశ్‌రావు విమర్శించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి 80 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేశామని చెబుతున్నారని, 2020 బీఆర్ఎస్ ప్రభుత్వం 90 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేసిందన్నారు. కన్నెపల్లి వద్ద నీళ్లు ఉన్నా ఎందుకు లిఫ్టింగ్ చేయడం లేదని ప్రశ్నించారు. దేవాదులకు నీరు అందుతున్నదంటే అది బీఆర్ఎస్ నిర్మించిన సమ్మక్క బ్యారేజీ వల్లేనని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు సాక్షిగా రాష్ట్ర ప్రభుత్వం, రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం బట్టబయలైందని, ప్రభుత్వం వేసిన సూట్ డిస్మిస్ అయ్యిందని హరీశ్‌రావు తెలిపారు. గోదావరి బనకచర్ల విషయంలో ఏపీ ముందుకు వెళ్తుంటే తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తోందని తెలిపారు. బీఆర్ఎస్ నిలదీయడంతోనే ప్రభుత్వం బ్యాక్‌డేట్ లేఖలు రాసిందన్నారు. సూట్ కూడా సరిగా వేయలేకపోయారని సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసిందని, కావాలనే లోపభూయిష్టమైన సూ ట్ వేశారని విమర్శించారు. సమావేశంలో ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, మాణిక్యరావు, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 'కాళేశ్వరం'పై కాంగ్రెస్‌ది నేరపూరిత నిర్లక్ష్యం

- ఎల్లంపల్లి ఎండిపోతే హైదరాబాద్‌కూ జలగండం.. కేటీఆర్ ధ్వజం
- దిగువ మానేరు సందర్శన



ఈనాడు డిజిటల్, కరీంనగర్ : గోదావరి బేసిన్‌లో లక్షల క్యూసెక్కుల నీళ్లు అందుబాటులోఉన్నా.. రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులను ఎండబెడుతూ నేరపూరిత నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తోందని భారాస రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని ఎన్నికల ముందు కాంగ్రెస్ చేసిన దుష్ప్రచారాన్ని నిజం చేయడానికే ఇప్పుడు నీటిని ఎత్తిపోయడం లేదని విమర్శించారు. ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, డా.కె.సంజయ్, కౌశిక్‌రెడ్డి, పార్టీ నేతలతో కలిసి దిగువ మానేరు జలాశయాన్ని(ఎల్ఎండీ) కేటీఆర్ సోమవారం సాయంత్రం పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. "మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్ల సమస్య ఉంటే ఉండవచ్చు. దానికి.. 18 కి.మీ. ఎగువనున్న కన్నెపల్లి పంప్‌హౌస్‌కు సంబంధం లేదు. ప్రస్తుతం కన్నెపల్లి వద్ద గోదావరి లక్ష క్యూసెక్కులతో ప్రవహిస్తోంది. అక్కడ పంపులు ఆన్ చేయవచ్చు. 2024 జూన్‌లోనే అన్నారం, సుందిళ్ల బ్యారేజీల గ్రౌటింగ్ పనులను కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పూర్తిచేశారు. అక్కడ పరిమితస్థాయిలో నీటిని నిల్వఉంచి ఎల్లంపల్లికి పంపింగ్‌చేసే సౌలభ్యం ఉందని విశ్రాంత ఇంజినీర్ల లేఖ రాసినా సీఎం ఎందుకు మొండికేస్తున్నారు? నాడు కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జలకళతో ఉట్టిపడిన గోదావరి బేసిన్ ప్రాజెక్టులన్నీ ఇప్పుడు వెలవెలబోతున్నాయి. ఎల్ఎండీ ఎండిపోవడంతో కరీంనగర్‌లో తాగునీటికి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీనికింద ఉన్న నియోజకవర్గాల్లో తాగునీటి సమస్య ముంచుకొస్తోంది. కన్నెపల్లి నుంచి నీటిని ఎత్తిపోసి.. ఎల్లంపల్లిని నింపకపోతే రాబోయే రోజుల్లో హైదరాబాద్ మహానగరానికి తాగునీటి సరఫరా నిలిచిపోతుంది. ఎల్లంపల్లి పరిధిలోని జల విద్యుత్కేంద్రాలు నిలిచిపోయే ప్రమాదం ఉంది. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్‌డీఎస్ఏ) ఛైర్మన్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు మూడుసార్లు దెబ్బతిన్నా కేంద్రం పట్టించుకోలేదు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక డ్యామ్‌లకు సంబంధించి ప్రమాదాలు జరిగినా రాని ఎన్‌డీఎస్ఏ.. కేసీఆర్ కట్టిన కాళేశ్వరంపైనే ఎందుకు రాజకీయం చేస్తోంది? దీనికి కేంద్రమంత్రి బండి సంజయ్ సమాధానం చెప్పాలి.

### మా రక్తం తీసుకొని రైతులకు నీళ్లివ్వండి..

మా నాయకులు శనివారం రక్తదానం చేశారు. బాటిళ్లనిండా రక్తం పంపిస్తాం.. పొలాలకు నీళ్లివ్వండి. రేవంత్‌రెడ్డి అహానికి రైతులు బలవుతున్నారు. అక్టోబరు వరకు 100 రోజులపాటు గోదావరిలో వరద ప్రవాహం ఉంటుంది. రోజుకు 2-3 టీఎంసీల నీటిని ఎత్తిపోయవచ్చు. ప్రతిపక్షంగా మేము బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నాం. ఇప్పటికైనా పంపులు ఆన్ చేయాలి" అని కేటీఆర్ డిమాండ్ చేశారు. అనంతరం కరీంనగర్‌కు చెందిన దివంగత కానిస్టేబుల్ కిష్టయ్య ఇంటికి వెళ్లి, ఆయన మనవడిని ఆశీర్వదించారు. కిష్టయ్య కుమార్తె మెడిసిన్ పీజీ విద్యాభ్యాసానికి కేసీఆర్ ప్రకటించిన ఆర్థికసాయంలో భాగంగా చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, రవిశంకర్, మనోహర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, జడ్పీ మాజీ ఛైర్‌పర్సన్ తుల ఉమ, మాజీ మేయర్ రవీందర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# రగులుతున్న పశ్చిమాసియా

- ఇరాన్- అమెరికా మధ్య భీకర పోరు
- గల్ఫ్ దేశాల్లోని అగ్రరాజ్య స్థావరాలు ఇరాన్ టార్గెట్
- ఇరాన్‌లోని క్షిపణి, వైమానిక వ్యవస్థలపై అమెరికా క్షిపణులు
- పలు నగరాలపై బాంబుల వర్షం.. పలువురి మృతి

వాషింగ్టన్/టెహ్రాన్, జూలై 13: అమెరికా- ఇరాన్ మధ్య యుద్ధం తీవ్ర రూపం దాల్చింది. ఇరు దేశాలు సోమవారం పరస్పరం క్షిపణులు, డ్రోన్లతో దాడులు చేసుకు న్నాయి. ఇరాన్ క్షిపణి వ్యవస్థలు, వైమానిక రక్షణ కేంద్రాలు, ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ స్పీడ్‌బోట్లను టార్గెట్ చేసి అమెరికా దాడులు చేసింది. ఇరాన్‌లోని కీలక నగరాలతోపాటు క్విష్మ్ ద్వీపంపైనా క్షిపణుల వర్షం కురిపించింది. ఉద్రిక్తతల కారణంగా హోర్ముజ్ జలసంధిని మరోసారి మూసివేసినట్లు ఇరాన్ ప్రకటించింది. అయితే.. అమె రికా మాత్రం అందుకు భిన్నమైన ప్రకటన విడుదల చేసింది. జలసంధి ఎల్లప్పుడూ తమ నియంత్రణలో తెరిచే ఉంటుందని ప్రకటించింది. ఈ ప్రకటనను ఇరాన్ నాయ కత్వం తీవ్రంగా ఖండించింది. తమ అనుమతి లేకుండా నౌకలు ముందుకు కదిలితే పర్యావసానాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరికలు జారీ చేసింది. దీనిలో భాగంగానే రెండు నౌకలపై దాడులు సైతం చేసిం ది. అమెరికాకు సహకారం అందించే దేశాలు తమకు శత్రువులేనని, అందుకే.. గల్ఫ్ దేశాల్లోని అమెరికన్ సైనిక స్థావరాలను టార్గెట్ చేస్తున్నామని స్పష్టం చేసింది. దీనిలో భాగంగానే జోర్డాన్‌లోని అమెరికా కమాండ్- అండ్ -కంట్రోల్ కేంద్రాలు, డ్రోన్ హ్యాంగర్లను ధ్వంసం చేసింది. కువైట్‌లోని అమెరికన్ రాడార్ కేంద్రం, హిమార్స్ క్షిపణి లాంచర్ వ్యవస్థలు, మందుగుండు సామగ్రి నిల్వ కేంద్రాలపై దాడులకు పాల్పడింది. ఒమన్‌లోని ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ సపోర్ట్ ప్లాట్‌ఫామ్స్‌పై, ఖతార్‌లోని జెట్ ఫైటర్ మెయింటెనెన్స్ కేంద్రాలపై డ్రోన్లతో విరుచుకుపడింది. ఖతార్‌లో క్షిపణి శకలాలు పడి ఒక చిన్నారి సహా ముగ్గురు గాయపడ్డారు. మరోవైపు, అమెరికా కూడా హోర్ముజ్ పరిసరాల్లోని ఇరాన్ ప్రాంతాలపై దాడులు చేసినట్టు ప్రకటించింది. దాడుల కారణంగా బందర్ అబ్బాస్, జాస్క్, సిరిక్, ఖెష్మ్ దీవి, చాబహార్ ప్రాంతాల్లోనూ పెద్ద పేలుళ్లు సంభవించాయి. దాడుల కారణంగా అబాదాన్ నగరంలో ఇద్దరు మృతిచెందారు. ఇస్ఫహాన్‌లో ఒకరు మృతి చెందగా, ఏడుగురు క్షతగాత్రులయ్యారు. నైన్‌కౌంటీ పట్ట ణంలో ఒకరు మరణించారు. మహష్‌హర్‌లోని ఒక నీటి పంపింగ్ కేంద్రంపై జరిపిన దాడిలో ఒకరు మరణించారు. నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. హోర్ముజ్ ఇరాన్ ప్రయోగించిన ఒక క్షిపణిని, ఒక ఆత్మాహుతి డ్రోన్‌ను కూల్చివేసినట్లు అమెరికన్ సైన్యం ప్రకటించింది.

### పెరిగిన క్రూడాయిల్ ధరలు

హోర్ముజ్ మూసివేత ప్రభా వం అంతర్జాతీయ ఇంధన మార్కెట్‌పై పడింది. ఆదివారం కేవలం ఆరు నౌకలు మాత్రమే జలసంధిని దాటాయి. ప్రపంచ ఇంధన సరఫరా నిలిచిపోతుందనే ఆందోళనల మధ్య ముడిచమురు (క్రూడాయిల్) ధర లు సోమవారం ఒక్కరోజే 3 శాతానికి పైగా పెరిగాయి. ప్రస్తుతం ఒక బ్యారెల్ ముడిచమురు ధర 77.68 డాలర్లకు చేరింది. అమెరికా దాడు లు, దిగ్బంధం కారణంగా ఇరాన్ చమురు ఎగుమతులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.



# పీవోకేలో పాక్ దమనకాండ

పాక్ ఆక్రమిత కశ్మీర్(పీవోకే)లో మరోసారి నిరసనల అగ్గి రాజుకుంది. దశాబ్దాలుగా స్థానిక వనరులను దోచుకుంటూ, అభివృద్ధి విషయంలో మాత్రం పాకిస్థాన్ తమను పూర్తిగా విస్మరిస్తుండటంపై పీవోకే ప్రజల్లో ఆగ్రహ జ్వాలలు పెల్లుబుకుతున్నాయి. అణచివేతకు తెరదించి, పరిపాలనా వ్యవహారాల్లో తమకు నిజమైన స్వేచ్ఛనివ్వాలని వారు ఉద్యమిస్తున్నారు. పీవోకేను స్వతంత్ర కశ్మీర్‌గా పాక్ పేర్కొంటున్నా, వాస్తవంలో మాత్రం ఆ స్వాతంత్ర్యం కనిపించదు. ఆ ప్రాంత పరిపాలనా వ్యవహారాల్లో ఇస్లామాబాద్ అతిగా జోక్యం చేసుకుంటూ ఉంటుంది. దాన్ని పరోక్షంగా ఏలేందుకు కుట్రలు పన్నుతుంటుంది. పీవోకే అసెంబ్లీలో మొత్తం 53 స్థానాలున్నాయి. వాటిలో 33 సీట్లకే పీవోకే ప్రజలు తమ నాయకులను నేరుగా ఎన్నుకుంటారు. మిగిలిన స్థానాల్లో ఎనిమిది నామినేటెడ్ సీట్లు. 12 స్థానాలను పాక్‌లో స్థిరపడిన కశ్మీరీ శరణార్థులకు కేటాయించారు. వీటికి పీవోకే ఆవలే ఎన్నికలు జరుగుతాయి. తమ చెప్పుచేతల్లో ఉండే నాయకులను వాటిద్వారా పీవోకే అసెంబ్లీకి పాక్ పంపిస్తోందని, నామినేటెడ్ పోస్టులతోనూ అనుచిత లబ్ధి పొందుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పేరుకు తమకు సొంత అధ్యక్షుడు, ప్రధానమంత్రి, సుప్రీంకోర్టు, అసెంబ్లీ ఉన్నా.. పాలన మొత్తం ఇస్లామాబాద్ కనుసన్నల్లోనే సాగుతోందని వారు వాపోతున్నారు. జులై 27న అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించడంతో కశ్మీరీ శరణార్థులకు కేటాయించిన సీట్లను రద్దుచేయాలన్న ప్రధాన డిమాండ్‌తో పీవోకేలో ఇటీవల మొదలైన ఉద్యమం క్రమంగా ఉద్ధృత రూపం దాల్చింది.

### అభివృద్ధిపై శీతకన్ను

సాంకేతికంగా చూస్తే పీవోకే అసలు పాక్‌లో భాగమే కాదు. పాక్ రాజ్యాంగంలోని ఆర్టికల్-1 ఆ దేశ ప్రావిన్సులను తెలుపుతుంది. అందులో పీవోకే పేరే లేదు. కాబట్టి పాక్ జాతీయ పార్లమెంటులో పీవోకేకు ప్రాతినిధ్యం లేకుండా పోయింది. అడవులు, గ్రాఫైట్, మార్బుల్, రత్నాల వంటి అపార వనరులు ఉన్నా అభివృద్ధికి మాత్రం పీవోకే నోచుకోలేకపోతోంది. ఇక్కడి వనరులను ఇస్లామాబాద్ ఆదినుంచీ దోచుకుంటోంది. పంజాబ్, సింధ్ ప్రావిన్సుల్లో సాగునీటికి పీవోకే గుండా ప్రవహించే సింధూ నదీ వ్యవస్థే కీలకం. పాక్‌కు కావాల్సిన మొత్తం విద్యుదుత్పత్తిలో 10-15 శాతాన్ని ఇక్కడి హైడ్రోపవర్ ప్రాజెక్టులే ఉత్పత్తి చేస్తున్నాయి. అయినా పాక్ ఈ ప్రాంత అభివృద్ధిపై శీతకన్ను వేస్తోంది. పీవోకేలో సముచిత స్థాయిలో మౌలిక వసతులు కల్పించడం లేదు. అక్కడి జనాభాలో దాదాపు 66శాతం మందికి వ్యవసాయం, పశుపోషణే ప్రధాన జీవనాధారం. సాగురంగంలో అనిశ్చితి వల్ల 57.1శాతం మందికి ఆహార భద్రత కొరవడింది.



## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు టేకులపల్లి) జులై 13**

సోమవారం మండల ఎంపీడీఓ కార్యాలయంలో ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్యఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శ్రీదేవి హౌసింగ్ ఏఈ గణేష్ తో కలిసి మండలంలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ స్థితిగతులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎన్ని ఇళ్లకు పరిపాలనా అనుమతులు లభించాయి, ఎన్ని ఇళ్ల నిర్మాణాలుప్రారంభమయ్యాయి, ఇంకా ప్రారంభం కాని ఇళ్లకు గల కారణాలు ఏమిటి, నిర్మాణంలో ఉన్న ఇళ్ల పురోగతి ఎలా ఉందనే అంశాలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ, ఇంకా నిర్మాణం ప్రారంభం కాని ఇందిరమ్మ ఇళ్లను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే ప్రారంభమైన ఇళ్లను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకురావాలని హౌసింగ్ ఏఈ గణేష్ ను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబం సొంత ఇంటి కలను సాకారం చేసుకోవాలని ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. లబ్ధిదారులు కూడా అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. అధికారులు కూడా. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందించాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## డీటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఆవాల నరహరి, చకినాల రామ్మోహన్

**కరీంనగర్, జులై 13 (ప్రజా తీర్పు)**





నిన్న కరీంనగర్ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ రోడ్డు లోని కృషి భవన్లో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ పదహారవ జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగింది. అనంతరం జిల్లా కమిటీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో అధ్యక్షులుగా ఆవాల నరహరి ప్రధాన కార్యదర్శిగా చకినాల రామ్మోహన్ ఉపాధ్యక్షులుగా ఏ. దామోదర్ , హుమేరా జబీన్ , టి.తిరుపతి గౌడ్ కార్యదర్శులుగా ఏ.శ్రీనివాస్ , ఆర్. శంకరయ్య, బి. రమేష్, ఎస్. చక్రధర్ ఆడిట్ కమిటీ కన్వీనర్గా యు. శంకర్ సభ్యులుగా యం. సత్యనారాయణ రెడ్డి, బి.శ్రీనివాస్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు వి రాజిరెడ్డి గారు, రాష్ట్ర పూర్వ అధ్యక్షులు కె నారాయణ రెడ్డి, ఎం . రఘుశంకర్ రెడ్డి పూర్వ రాష్ట్ర కార్యదర్శి కె.చంద్రమౌళి గార్లు హాజరయ్యారు . ఎన్నికల అధికారిగా రాష్ట్ర కార్యదర్శి ఏ.శ్రీనివాస్ రెడ్డి, ఎన్నికల పరిశీలకులుగా బి. శ్యామ్ గార్లు వ్యవహరించారు. ఈ సందర్భంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైన అవాల నరహరి, చకినాల రామ్మోహన్ గార్లు మాట్లాడుతూ తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు డీటీఎఫ్ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా కరీంనగర్ జిల్లాలోని ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర కౌన్సిలర్ లుగా 16 మందిని ఎన్నుకున్నారు.




## ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

- జాతీయ జల మిషన్ క్యాచ్ ద రైన్ జల ప్రతిజ్ఞ చేసిన అధికారులు.
- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్.

**(గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూలై 13**

ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 87 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. లిఅనంతరం నీటిని ఆదా చేయడం మరియు ప్రతి నీటి చుక్కను సేకరించుటకు సహకారం అందిస్తామని జాతీయ జల మిషన్ జల ప్రతిజ్ఞ చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ లు, జిల్లా అధికారులు ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు బి.ఎస్ లత, బి. రాజ గౌడ్, జిల్లా రెవెన్యూ అధికారి ప్రసాద్, సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## తల్లి, కొడుకు ఒకేసారి పట్టభద్రులు

ఐఐటీ మద్రాస్ తాజా స్నాతకోత్సవంలో అరుదైన ఘటన చోటు చేసుకుంది. గుజరాత్కు చెందిన తల్లి, కొడుకు ఒకేసారి ఒకే ప్రోగ్రాంలో డిగ్రీలను అందుకొన్నారు. జిగిశ టైలర్(45), ఆమె కొడుకు ఆదిత్య కపాడియా (21) ఆన్లైన్ డాటా సైన్స్ ప్రోగ్రాంలో ఈ కోర్సులను పూర్తి చేశారు. ప్రొఫెసర్లు, అతిథులు, కుటుంబాల సమక్షంలో ఒకే వేదికపై ఒకేసారి డిగ్రీలను అందుకోవడం జిగిశ కుటుంబానికి మధురానుభూతిని కలిగించింది. ఇంజినీరింగ్ కాలేజీలో 16 ఏండ్ల పాటు ఎలక్ట్రానిక్స్ లెక్చరర్గా పనిచేసిన జిగిశ కుటుంబ బాధ్యతల కారణంగా 2019లో ఉద్యోగాన్ని వదిలేశారు. అయితే కొడుకు ఆదిత్య ప్రోత్సాహంతో ఆమె ఐఐటీ మద్రాస్ ఆన్లైన్ ప్రోగ్రాంలో ప్రవేశం పొందారు.

# రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

- రహవీర్ కింద సహాయానికి ప్రతిపాదనలు
- డీఆర్ఎస్ సీ సమావేశంలో చైర్ పర్సన్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్.
- హాజరైన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే.

**(పాష సయ్యద్, ప్రజాతీర్పు వేములవాడ) జూలై 13**



రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని డీఆర్ఎస్ సీ చైర్ పర్సన్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఎస్పీ మహేష్ బి గితే, వివిధ శాఖల అధికారులతో సోమవారం నిర్వహించారు. జిల్లాలో గత మూడు నెలల్లో జరిగిన ప్రమాదాలు, మరణాలపై సమీక్ష చేశారు. గత సమావేశంలో చర్చించిన పలు సమస్యలను పరిష్కరించారు. ఆర్ అండ్ బీ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట గొల్లపల్లి మార్గంలో రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేశారు. వేములవాడ మున్సిపల్ పరిధిలో సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేశారు. వేములవాడ మార్గంలో రోడ్డు పైకి వచ్చిన కొమ్మలు, ప్రమాదకరంగా ఉన్న చెట్లను తొలగించినట్లు అధికారులు తెలిపారు. వేములవాడ కమాన్ నుంచి కొదురుపాక వరకు నాలుగు లేన్ల రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. రగుడు జంక్షన్ వద్ద రోడ్డు భద్రత చర్యలు చేపట్టాలని, సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. రుద్రంగి వద్ద రంబుల్ స్ట్రిప్స్ ఇతర భద్రత చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొదురుపాక జంక్షన్ వద్ద హై మాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. సిరిసిల్ల- సిద్దిపేట, కరీంనగర్ – కామారెడ్డి, వేములవాడ – రుద్రంగి, ఇతర మార్గాల్లో రోడ్డుపైకి వచ్చిన చెట్లు, కొమ్మలు వెంటనే తొలగించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వేములవాడ -దొంగలమర్రి మార్గంలో రూ. 13 లక్షల 90 వేలతో రహదారి మరమ్మత్తు, రంబుల్ స్ట్రిప్స్, రిఫ్లెక్టెడ్ స్టడ్స్, సోలార్ బ్లింకర్స్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు.

### రహవీర్ కింద సహాయానికి ప్రతిపాదనలు

రోడ్డు ప్రమాదంలో క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించిన సిరిసిల్ల పట్టణానికి చెందిన పీ శ్రీనివాస్ కు రహవీర్ కింద రూ. 25 వేల ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. సిరిసిల్ల పట్టణానికి చెందిన ఆటో డ్రైవర్ పీ శ్రీనివాస్ సిరిసిల్ల పాత బస్ స్టాండ్ ప్రాంతంలో రోడ్డు ప్రమాదంలో మహిళ, మరో ప్రమాదంలో ఒకరు గాయపడగా, వారిని శ్రీనివాస్ వెంటనే ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు. దీంతో శ్రీనివాస్ పేరును ప్రభుత్వానికి పంపినట్లు అధికారులు తెలిపారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నుంచి వాహనదారులను కాపాడడమే ప్రదాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యమని స్పష్టం చేశారు. గూడ్స్ వాహనాల్లో ప్రజలను తరలించే వాటిపై పర్యవేక్షణకు ప్రత్యేక టీం లు పెట్టి తనిఖీ చేయించాలని ఆదేశించారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్కూల్ బస్సులు, ఆటోల్లో విద్యార్థులను నిబంధనల ప్రకారం తరలించాలని సూచించారు. ఆర్టీసీ బస్ డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన తరగతులు నిర్వహించాలని, రోడ్డు భద్రత, నియమాలు ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా సూచించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సమావేశంలో ఈఈ ఆర్ అండ్ బీ నరసింహాచారి, పీఆర్ ఈఈ సుదర్శన్ రెడ్డి, జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్, రోడ్డు భద్రత కమిటీ సభ్యుడు శ్రీనాథ్, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, జిల్లా విద్యాధికారి మొండయ్య, ఎస్బీ డీఎస్బీ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్, జాతీయ రహదారి అధికారులు, ఆర్టీసీ డీఎంలు ట్రాఫిక్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



## చర్ల ఆదివాసీ జేఏసీ చైర్మన్ గా వాసం. ముసలయ్య ఏకగ్రీవ ఎన్నిక

**చర్ల , జూలై 13 (ప్రజాతీర్పు)**



ఈరోజు చర్ల మండలం రైతు వేదిక లో ఆదివాసీ సంఘాల మరియు ఉద్యోగ సంఘాలు మరియు మహిళా సంఘాల సమావేశం లో చర్ల మండలం లో ఉన్న పాత ఆదివాసీ జేఏసీ కమిటీ ని రద్దు చేస్తూ నూతన కమిటీ ఎన్నుకున్నారు. ఆదివాసీ జేఏసీ చైర్మన్ గా వాసం. ముసలయ్య గారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వాసం. ముసలయ్య మాట్లాడుతూ ఆగస్టు 09 న జరిగే ప్రపంచ ఆదివాసీ దినోత్సవం రోజున కోమరం బీమ్ విగ్రహ ఆవిష్కరణకు కృషి చేస్తామని అలాగే భారత రాజ్యాంగం లో 5 వ షెడ్యూల్ ఉన్న చట్టాలను 1/59.1/70.1996.పేసా చట్టాన్ని పూర్తి స్థాయిలో అధికారులు అమలు చేయాలనీ అలాగే రానున్న రోజుల్లో ఉద్యమలను ఉదృతం చేస్తామని. ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమం చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాస్ రావు,ఆదివాసీ జేఏసీ వైస్ చైర్మన్ సోయం రాజారావు.కాంగ్రెస్ పార్టీ జిల్ల జనరల్ సెక్రటరీ సోడి చలపతి.ఆదివాసీ జేఏసీ వైస్ చైర్మన్ తాటి రామకృష్ణ, ఆదివాసీ జేఏసీ వైస్ చైర్మన్ పున్నం రామకృష్ణ.ఆర్గనైజేషన్ సెక్రటరీ ఇర్ప రాజు దొర, కార్యవర్గ సభ్యులు కారం నరేష్ తుడుందెబ్బ జిల్ల వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం. వరప్రసాద్ చర్ల మండల ఆదివాసీ మహిళ శక్తి ఇర్ప అపర్ణ, బంధ స్వరూప, బీరబోయిన రాణి, పిట్ట రాధ, మాజీ సర్పంచ్ కారం కన్నారావు,మండల యువ నాయకులు శ్యామల తరుణ్, పూనెం రవికిరణ్,కలం శ్రీనివాస్, కోరం బిక్షపతి, దబ్బ అనిల్, సోడి రవీంద్ర, తుర్రం ఆదినారాయణ, తాటి శ్రీనివాస్, పాయం రామకృష్ణ, కల్లూరి నరేష్, ఇర్ప అరుణ్ తేజ్ నాయకపోడు సంఘం మండల అధ్యక్షులు వంటకాల మహేష్, మండల కార్యదర్శి నీలం వెంకటరమణ, తాటి శ్రీను, కోరం, సూర్యనారాయణ, మడకం రాజేశేఖర్, ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు కంగాల అభిరామ్,ఇర్ప అంజిబాబు, ఉద్యోగ సంఘం బాద్యులు కారం సురేష్, శ్యామల లక్షణ రావు తుడుందెబ్బ మాజీ మండల అధ్యక్షులు పాయం శ్రీనివాస్ రావు ఆదివాసీ సీనియర్ నాయకులు నూప నగేష్ ఆదివాసీ రిపోర్టర్ కణితి బానుప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.




## వెంకట్రాంపురంలో హెల్మెట్ ర్యాలీ

- రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించడమే లక్ష్యం

**(పగడాల రామారావుప్రజా తీర్పు బయ్యారం మండల ప్రతినిధి) జూలై 13**

బయ్యారం: రోడ్డు ప్రమాదాల నివారణ, ద్విచక్ర వాహనదారుల్లో హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించే ఉద్దేశంతో స్థానికమండల పరిధి వెంకట్రాంపురం గ్రామంలో సోమవారం హెల్మెట్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ధరావత్ శివాజీ ఆధ్వర్యంలో, ఎ. ప్రశాంత్ బాబు సమన్వయంతో ఈ ర్యాలీ జరిగింది. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీలో యువత, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో తమ ద్విచక్ర వాహనాలతో పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా “హెల్మెట్ ధరించండి -- ప్రాణాలను కాపాడుకోండి”, “ట్రాఫిక్ నిబంధనలు పాటిద్దాం -- సురక్షితంగా ప్రయాణిద్దాం” వంటి నినాదాలతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ధరావత్ శివాజీ మాట్లాడుతూ, హెల్మెట్ ధరించడం ప్రతి ద్విచక్ర వాహనదారుడి బాధ్యత అని, చిన్న నిర్లక్ష్యం ప్రాణాపాయానికి దారితీసే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

## ప్రభుత్వ పాఠశాలలో నులిపురుగుల మందులు పంపిణీ

**నిజాంసాగర్ /జులై 13( ప్రజా తీర్పు)**



నిజాంసాగర్ మండలంలోని నర్సింగ్‌రావుపల్లి ప్రభుత్వ పాఠశాలలో సోమవారం జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పురుగులఎ నివారణ మాత్రలు పంపిణీ చేసి, వాటి వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని ఉపాధ్యాయులు తెలిపారు.

# ఓటు హక్కు ప్రజాస్వామ్యం లో ఒక ఆయుధం

- ఎమ్మెల్యే డా. సంజాయ్ కుమార్...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూలై 13.**



రాయికల్ పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో సోమవారం ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ ఐ ఆర్ పై పట్టణ కో ఆర్డినేటర్ లు,బి ఎల్ ఎ లతో సమీక్ష సమావేశం నిర్వహించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య. వార్డులో గ్రామాల్లో ప్రతి ఎడ్ ఐ ఆర్ కార్యక్రమం పై అవగాహన చేపట్టాలని,బి ఎల్ ఓ లు పంపిణీ చేసిన ఓటర్ ఏ మీన్యూమరేషన్ గణన పత్రాలలో సరైన సమాచారం పూరించే విదంగా వార్డు గ్రామ ప్రజలతో కలిసి నాయకులు చొరవ తీసుకోవాలి. వార్డులో గ్రామాల్లో ఇంటింటి కి గణన పత్రాలు పంపిణీ చేసిన కుటుంబాలు,ఇంకా గణన ఫారం అందుకొని కుటుంబాల సంఖ్య తెలుసుకోవాలి. పెండింగ్లో ఉన్న కుటుంబాల వివరాలు తీసుకోవాలి వారి వివరాలు నమోదు కు చొరవ తీసుకోవాలి . అర్హులైన ప్రతి కుటుంబం సర్వేలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని పార్టీ బి ఎల్ ఎ ఫీల్డ్ సిబ్బంది పనితీరు సమీక్ష చేయాలి. ప్రజలకు అవగాహన కల్పించే చర్యలు, ప్రజల సమస్యలు, ఫిర్యాదుల పరిష్కారం కోసం పార్టీ దృష్టికి తీసుకురావాలి. నిర్దేశిత గడువులో సర్వే పూర్తి చేయడానికి బి ఎల్ ఏ లు కార్యాచరణ చేపట్టాలి అని అన్నారు. 2002 లో రాయికల్ గత నియోజకవర్గం బుగ్గారం కావున ఆలోచించి నింపాలి. ప్రజలకు అవగాహన కల్పించాలని.. 2002 ఓటు ఉన్న వారు లేని వారు విషయం లో ఫారం నింపే విషయం లో అవగాహన కల్పించడం ... ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ఇదే చివరి రోజు అనుకొనే గణన ఫారం బి ఎల్ ఓ కు అందజేయాలి.. నిర్లక్షంచేయవద్దు.. ఓటు అనేది ప్రజాస్వామ్యం లో ఒక ఆయుధం అని అన్నారు .ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు. ఈ కార్యక్రమంలో మండల మరియు పట్టణ అధ్యక్షులు రవీందర్ రావు వాసం రాజేందర్ ఆత్మ చైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి పాక్స్ చైర్మెన్ ఏనుగు మల్లారెడ్డి కోల శ్రీనివాస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు లావుద్య సురేందర్ నాయక్ ఎస్సీ సెల్ అధ్యక్షులు దుమల రాజ్ కుమార్ మాజీ ఎంపీపీ సంధ్యారాణి మాజీ ఖఎఎ చైర్మెన్ రాజి రెడ్డి మాజీ కె డి సి సి సభ్యుల రవిందర్ రెడ్డి సర్పంచ్ బెజ్జంకి మోహన్ సర్పంచులు కౌన్సిలర్ లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణతోనే విద్యార్థుల ఆరోగ్యం- విద్యకు భరోసా

## ఎమ్మెల్యే కోరం కనకయ్య

- జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం 16వ విడత కార్యక్రమా- ప్రారంభించిన.ఎమ్మెల్యేకోరం

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు టేకులపల్లి) జులై 13**



టేకులపల్లి :ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య.కోయగూడెం ఆశ్రమ ఉన్నత పాఠశాలలో సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారు నిర్వహించిన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమాన్ని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు మింగించడం ద్వారా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, చిన్నారుల్లో నులిపురుగుల వల్ల రక్తహీనత విరోచనాలు పోషకాహార లోపం ఎదుగుదల మందగించడం తదితర సమస్యలు ఏర్పడతాయని తద్వారా చదువుల్లో ఆటల్లో వెనుకబడి పోవడం వంటి సమస్యలు ఏర్పడతాయని నేటి ఎదిగే విద్యార్థులే రేపటి భారత దేశ బలం కాబట్టి వైద్య సిబ్బంది మరియు ఉపాధ్యాయ సిబ్బంది సమన్వయంతో పిల్లల్లో ఆరోగ్యాభివృద్ధికి విద్యాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు ఆహారం తీసుకునే ముందు మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత తప్పనిసరిగా చేతులు పరిశుభ్రం చేసుకోవాలని బహిరంగ ప్రదేశాలలో మలమూత్ర విసర్జన చేయరాదని నులిపురుగుల నివారణకు ప్రతీ బాలబాలికల తప్పనిసరిగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి ప్రభుత్వం ఉచితంగా అందించే ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవాలని పిల్లలకు సూచించారు.ఈ కార్యక్రమంలో కోయగూడెం సర్పంచ్ కోరం సుభాష్ చంద్రబోస్ కోరం సురేందర్ లక్కినేని శ్యామ్, రవి వైద్యాధికారి డాక్టర్ కంచర్ల వెంకటేష్ కోయగూడెం ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి నాగేశ్వరరావు బి నాగేశ్వరరావు అమర్ సింగ్ ర తారాబాయి రమాదేవి జానకి మంగమ్మ సునీత ఈ పి రాజు, హేము, సైదులు, రాంబాబు, కిషోర్ సింగ్, రవికుమార్, లక్ష్మీనారాయణ, బద్రు, రమేష్, మోతిలాల్ పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ, సూపర్వైజర్లు గుజ్జా విజయ కౌసల్య సింగ్ ఏ ఎన్ ఎం లు బిజ్జా అనసూయ వెంకటరమణ ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు మరియు పెద్దలు పాల్గొన్నారు.



## ఎండోమెంట్ సెల్ జిల్లా బాధ్యతలు చేపట్టిన మాడవేణి నరేష్

**కోరుట్ల జూలై 13 (ప్రజాతీర్పు)**

భాగ్యనగరంలోని బీజేపీ ఎండోమెంట్ ధార్మిక సెల్ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఎండోమెంట్ ధార్మిక సెల్ కన్వీనర్‌గా మాడవేణి నరేష్ కు రాష్ట్ర కన్వీనర్ అనవజ్జుల సూర్య ప్రకాష్ చేతుల మీదుగా అధికారిక నియామక పత్రాన్ని అందజేశారు. అదే కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కో-కన్వీనర్‌గా కలకోట రాజేష్కు కూడా నియామక పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో-కన్వీనర్ నిరంజన్ దేశాయ్, రాష్ట్ర జాయింట్ కన్వీనర్ భోగ రవికుమార్తో పాటు పలువురు రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాడవేణి నరేష్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కన్వీనర్ అనవజ్జుల సూర్య ప్రకాష్, రాష్ట్ర కో-కన్వీనర్ నిరంజన్ దేశాయ్, రాష్ట్ర జాయింట్ కన్వీనర్ భోగ రవికుమార్‌తో పాటు ఎండోమెంట్ ధార్మిక సెల్ రాష్ట్ర, జిల్లా నాయకులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, ధార్మిక సేవా కార్యక్రమాల నిర్వహణకు అంకితభావంతో పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.



## కోరుట్లలో ఘనంగా టీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ

**కోరుట్ల జూలై 13 (ప్రజాతీర్పు)**

కోరుట్ల పట్టణంలో టీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు చర్లపల్లి అమరదీప్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు తాండ్ర శ్రీనివాస్, మరిపల్లి మాధవి ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చర్లపల్లి అమరదీప్ గౌడ్ మాట్లాడుతూ, కోరుట్ల నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో టీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించి పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఇట్టి కార్యక్రమంలో జిల్లా నాయకులు కొండ యుగేందర్, పోతారం రమేష్, దొనకొండ సుజాత, పోలిచాల మేళా లత, నీలగిరి రాజేందర్ రావు, బొంగోని మల్లేష్ గౌడ్, ఒద్దినేని వెంకటేష్, ఎం.డి. ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహిస్తాం

- రామగుండం సీపీ అంబర్ కిశోర్ ఝా

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జులై 13**

5వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026, క్లస్టర్--ఏ క్రీడల్లో కాళేశ్వరం జోన్ 48 పతకాలు సాధించడం ఎంతో గర్వకారణమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా అన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన పోలీస్ క్రీడాకారులను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తామని ఆయన పేర్కొన్నారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన 5వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026, క్లస్టర్--ఏలోని 14 ఈవెంట్లు మూడు రోజుల క్రితం విజయవంతంగా ముగిశాయి.ఈ క్రీడల్లో ప్రతిభ కనబర్చి పతకాలు సాధించిన పోలీస్ క్రీడాకారులను సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో పోలీస్ కమిషనర్ అభినందించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన పతక విజేతలను వ్యక్తిగతంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ,జట్టు సమన్వయం, పరస్పర సహకారం, నిరంతర సాధన, లోపాలను గుర్తించి వాటిని సరిదిద్దుకోవడం వల్లే ఈ స్థాయి విజయం సాధ్యమైందని పేర్కొన్నారు. ముఖ్యంగా కాళేశ్వరం జోన్ బృందానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. పోలీస్ ఉద్యోగంలో శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, సమన్వయం,జట్టు భావన అత్యంత కీలకమని ఆయన అన్నారు. క్రీడలు ఈ లక్షణాలను పెంపొందించడం లో కీలక పాత్ర పోషిస్తాయని నేరాల దర్యాప్తు నుంచి శాంతిభద్రతల నిర్వహణ వరకు ప్రతి బాధ్యతలో జట్టు సమన్వయం విజయానికి దోహదపడుతుందని తెలిపారు.ప్రతి పోలీస్ అధికారి,సిబ్బంది క్రీడాస్ఫూర్తిని అలవర్చుకుని,ఒకరిపై ఒకరు విశ్వాసం పెంచుకుంటూ సమిష్టిగా పనిచేస్తే మరిన్ని విజయాలు సాధించవచ్చని ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చి పతకాలు సాధించిన క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. క్రీడలకు సమయం కేటాయించే పోలీస్ అధికారులు, సిబ్బందికి శాఖ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు సాధించి శాఖకు మరింత కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడల్లో విజయం క్రమశిక్షణ, సమన్వయం, నిరంతర సాధన ఫలితమేనని పేర్కొన్నారు.క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తాయని, విధి నిర్వహణలో క్రీడాస్ఫూర్తి ఎంతో అవసరమని తెలిపారు.5వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026, క్లస్టర్--ఏలోని 14 ఈవెంట్లలో కాళేశ్వరం జోన్ నుంచి 51 మంది పాల్గొనగా,31 మంది క్రీడాకారులు మొత్తం 48 పతకాలు సాధించారు.వీటిలో 8 బంగారు పతకాలు, 16 వెండి పతకాలు, 24 కాంస్య పతకాలు ఉన్నాయి. పతక విజేతల్లో రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు చెందిన నలుగురు,ములుగు జిల్లా నుంచి ముగ్గురు, కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా నుంచి తొమ్మిది మంది,జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి 15 మంది ఉన్నారు.

# నులిపురుగుల నిర్మూలనకు సమిష్టిగా కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి వెంకటేష్ ప్రజా తీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జులై 13**



నులి పురుగులను నిర్మూలించి పిల్లల ఆరోగ్యం మెరుగుపరిచేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలనిమంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆశ్రమ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. నరేందర్ రాథోడ్ అధికారులతో కలిసి హాజరై విద్యార్థులతో ఆల్బెండజోల్ మాత్రలను తినిపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నులిపురుగులను నిర్మూలించి పిల్లల ఆరోగ్యం కొరకు అందరూ కృషి చేయాలని తెలిపారు. పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు అందించేందుకు చర్యలు,తీసుకుంటున్నామని1 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ మాత్రలను తినిపించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలలో పిల్లలందరికీ మాత్రలు అందించడం జరుగుతుందని, వైద్య ఆరోగ్య, విద్య, సంక్షేమ శాఖలు, మున్సిపల్, గ్రామపంచాయతీ ఇతర సంబంధిత శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. నులి పురుగుల నిర్మూలనతో రక్తహీనత తగ్గి పిల్లల పోషణ మెరుగుపడుతుందని, మానసిక, శారీరక అభివృద్ధి జరిగి అభ్యాసన సామర్థ్యం, పాఠశాలలో హాజరు శాతం పెరుగుతుందని తెలిపారు. పిల్లలందరికీ మాత్రలు తినిపించాలని, 1-3 వయసు గల పిల్లలకు సగం మాత్ర చూర్ణం చేసి నీటితో ఇవ్వాలని, 3 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఒక మాత్రను చప్పరించి తీసుకోమని చెప్పాలని, పరిశుభ్రమైన నీటిని త్రాగించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ఆహారం తీసుకునే ముందు తప్పనిసరిగా చేతులను శుభ్రపరుచుకోవాలని తెలిపారు. పాదరక్షలు లేకుండా ఆటలు ఆడడం, బహిరంగ మలవిసర్జన, మురికి చేతులు కారణంగా నులిపురుగుల అభివృద్ధి జరిగి రక్తహీనత, ఆకలి లేకపోవడం ఇతర వ్యాధులు సంక్రమిస్తాయని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు, సిబ్బంది పిల్లలందరికీ మాత్రలు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఇంగ్లీష్ ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన సమీకృత శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్యాబోధన అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. ఈ క్రమంలో ఈ నెల 13 నుండి 15వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 9:15 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్‌కు బలమైన పునాది వేయడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, ఎప్పటికప్పుడు మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ఆధునిక బోధనా పద్ధతులను అనుసరించాలని తెలిపారు. ప్రతి ఉపాధ్యాయుడు నిరంతర విద్యార్థిగా ఉంటూ తన విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, తరగతి గదిలో విద్యార్థులలో సృజనాత్మక ఆలోచనలను పెంపొందించే విధంగా బోధన సాగించాలని సూచించారు. విద్యార్థులకు వినూత్న విధానాలతో విద్య పట్ల ఆసక్తి కనబరిచేలా బోధించి ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల వేదిక టియువి

- మంచిర్యాల జిల్లా కార్యదర్శి గా, కన్నెపల్లి మండలం ఇంచార్జ్ గా పసులేటి వెంకటేష్ నియామకం

**(వి వెంకటేష్ ప్రజా తీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) జూలై 13**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి టి.యు.వి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనారాయణ ఆదేశానుసారంగా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గోగర్ల రాజేశం చేతుల మీదుగా బెల్లంపల్లి పట్టణంలోనీ హనుమాన్ బస్తీకి చెందిన పసులేటి వెంకటేష్,కి నియామక పత్రం అందించడం జరిగింది అనంతరం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గోగర్ల రాజేశం మాట్లాడుతూ పసులేటి వెంకటేష్ కు జిల్లా కార్యదర్శి గా ఇవ్వడం వల్ల తెలంగాణ ఉద్యమకారుల వేదిక,టి యు వి) మరింత బలోపేతం చేసి కమిటీలు వేస్తారని తెలంగాణ ఉద్యమకారులను మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఒక తాటి పైకి తీసుకొస్తారని ఈ బాధ్యతలు అప్పగిస్తు న్నామని తెలియజేశారు, అనంతరం పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ ఉద్యమకారుల వేదిక( టి యు వి ) తెలంగాణ రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు గోగర్ల రాజేశం నన్ను నమ్మి నాకు ఇంత పెద్ద బాధ్యతలు,అప్పగించినందుకు ప్రత్యేక ఉద్యమాభివందనాలు తెలియజేస్తున్నాను తెలంగాణ ఉద్యమకారులను ఒక తాటిపైకి తెచ్చి ఏదైతే తెలంగాణ ప్రభుత్వం వచ్చినాక తెలంగాణ ఉద్యమకారులకు సరైన వసతులు కల్పిస్తామన్నారో వాటిపైన ఉద్యమాలు చేసి తెలంగాణ ఉద్యమకారులకు ఇస్తామన్న బెనిఫిట్స్ కోసం సాయ శక్తుల నా వంతు గాఎక్కడికక్కడ కమిటీలు వేసి ఉద్యమాలను ఉధృతం చేస్తామని తెలియజేస్తున్నాను ఈ కార్యక్రమం లో టియువి బెల్లంపల్లి టౌన్ వైస్ ప్రెసిడెంట్ అలీ బాయ్ పాల్గొన్నారు.



## లునావత్ నరేష్ కుటుంబానికి తోడుగా నిలిచిన బంచరాయితండ హెల్పింగ్ హ్యాండ్స్...

- ఆ కుటుంబానికి రూ.15 వేల సహాయం...
- గత ఎనిమిదేళ్లుగా నిరుపేదలకు అండగా నిలుస్తున్న సేవా బృందం...

**కురవి జులై 13(ప్రజా తీర్పు విలేఖరి)**

మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బంచరాయితండలో ఇటీవల అకాల మరణంతో మృతి చెందిన లునావత్ నరేష్ కుటుంబానికి గ్రామంలోని హెల్పింగ్ హ్యాండ్స్ సేవా బృందం అండగా నిలిచింది.కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయం తెలుసుకున్న గ్రూప్ సభ్యులు స్పందించి వెంటనే పదిహేను వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.గ్రామానికి చెందిన లునావత్ నరేష్ (తండ్రి) శంకర్ రోజువారీ కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించేవారు.ఆయన అకాల మరణంతో భార్య,ఒక కుమార్తె,ఒక కుమారుడు జీవనాధారాన్ని కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ నేపథ్యంలో హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందజేసి కుటుంబానికి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు మాట్లాడుతూ... గత ఎనిమిదేళ్లుగా బంచరాయితండలో నిరుపేద కుటుంబాలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక సాయం చేయడం, కుటుంబ పెద్దను కోల్పోయిన వారికి నిత్యావసర సరుకులు అందించడం, అనారోగ్య సమస్యలు ఎదురైనప్పుడు తోడ్పాటు అందించడం వంటి పలు సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.గ్రామంలో ఎవరికైనా ఆపద వచ్చినప్పుడు ముందుగా స్పందించి అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని,భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు తెలిపారు.హెల్పింగ్ హ్యాండ్స్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను గ్రామస్తులు అభినందిస్తూ, ఇలాంటి స్వచ్ఛంద సేవా సంస్థలు సమాజంలో మానవత్వాన్ని,పరస్పర సహకార భావాన్ని పెంపొందిస్తున్నాయని కొనియాడారు.కష్ట కాలంలో తోటి గ్రామస్తులకు చేయూత అందిస్తూ హెల్పింగ్ హ్యాండ్ బృందం ఆదర్శంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.



## ఖానాపురం పాఠశాలలో నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ

- సర్పంచ్ దాసరి రమేష్ చేతుల మీదుగా ప్రారంభం

**నర్సంపేట జూలై 13 ప్రజాతీర్పు**

జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఖానాపురం జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో సోమవారం నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి రమేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు - ఆల్బెండజోల్- మాత్రలు పంపిణీ చేశారు. సర్పంచ్ దాసరి రమేష్, మండల వైద్యాధికారి జ్యోతి స్వయంగా విద్యార్థులకు మాత్రలు ఇచ్చి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దాసరి రమేష్ మాట్లాడుతూ "పిల్లల్లో రక్తహీనత, ఎదుగుదల లోపానికి నులి పురుగులు ప్రధాన కారణం. ప్రతి 6 నెలలకు ఒకసారి తప్పనిసరిగా నులి పురుగుల మాత్ర వేసుకోవాలి. తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కుమారస్వామి , ఏ ఎన్ ఎం. సునీత, ఆశ వర్కర్, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ డెయిరీ చైర్మన్ రాజేశ్వరరావుకు గౌరవ డాక్టరేట్

## 19న న్యూఢిల్లీలో ప్రధానం

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) జూలై 13**



రాష్ట్రంలో పాలు ఉత్పత్తి చేసే రైతుల సాధికారత కోసం చేసిన విశేష సేవలకు గుర్తింపుగా, కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్ చలిమెడ రాజేశ్వరరావుకు యూఎస్ఏ మేరీల్యాండ్ స్టేట్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. జూలై 19న న్యూఢిల్లీలోని లోధి రోడ్‌లో ఉన్న 'ఇండియా హ్యాబిటాట్ సెంటర్'లోని 'గుల్మోహార్'లో జరిగే కార్యక్రమంలో ఆయన ఈ అవార్డును అందుకోనున్నారు. వ్యవసాయ పట్టభద్రులైన రాజేశ్వరరావు పాడి పరిశ్రమ రంగంలోనూ, రైతుల సాధికారత దిశగానూ అవిశ్రాంత కృషి చేశారు. వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమను అదనపు ఆదాయ వనరుగా చేపట్టేలా రైతులకు అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషించారు. రాజేశ్వరరావు నాయకత్వంలో కరీంనగర్ డెయిరీ అద్భుతమైన వృద్ధిని సాధించి, పాలు,పాల ఉత్పత్తుల సేకరణ, అమ్మకాల పరంగా తెలంగాణ రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిచింది. మార్కెట్ పరిధిని విస్తరించడానికి,రైతుల ఆదాయాన్ని పెంచడానికి దోహదపడేలా ఆయన అనేక కొత్త ఉత్పత్తుల తయారీకి చర్యలు చేపట్టారు. ప్రస్తుతం లక్ష మందికి పైగా రైతులు కరీంనగర్ డెయిరీకి పాలను సరఫరా చేస్తున్నారు.ఈ ప్రాంతంలో పాల ఉత్పత్తిని పెంచేందుకు, రైతులు, పాడి పశువుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను ప్రారంభించడంలో రావు కీలక పాత్ర పోషించారు. 1971లో 12,000 లీటర్ల సామర్థ్యంతో ప్రారంభమైన డెయిరీ, నేడు తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలోని మెగా డెయిరీ కేంద్రంతో కలిపి 3 లక్షల లీటర్లకు పైగా సామర్థ్యానికి విస్తరించింది. 2020లో 'ఉత్తమ మధ్య తరహా సంస్థగా 'ఇండియా డెయిరీ అవార్డు', 2019లో డెయిరీ రంగంలో 'ఉత్తమ రిటైలర్'గా 'ది హన్స్ ఇండియా అవార్డు', 2018లో దేశంలోనే 'ఉత్తమ నాణ్యమైన పాలు, పాల ఉత్పత్తుల'కు గాను 'ఇండియన్ అగ్రికల్చర్ అవార్డు', 2017లో 'ఉత్తమ పారిశ్రామికవేత్త'గా కరీంనగర్ లయన్స్ క్లబ్ అవార్డు, 2014లో 'ఉత్తమ సామాజిక సేవ'కు గాను ఒంగోలులోని ఆచార్య ఎన్ జి రంగా కిసాన్ సంస్థ అవార్డు, 2016లో భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి వారి 'ఉత్తమ రైతు' అవార్డు, 2010లో 'ఉత్తమ సేవల' విభాగంలో 'డాక్టర్ సి కృష్ణారావు అవార్డు'లను రాజేశ్వరరావు అందుకున్నారు.

# గడి పాఠశాలలో జాతీయ నులి పురుగుల నిర్మూలన

- విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేసిన ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు

**కోరుట్ల జూలై 13 (ప్రజాతీర్పు)**



సోమవారం జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం విజయవంతంగా కార్యక్రమం ప్రాథమిక పాఠశాల యస్ ఆర్ యస్ పి క్యాంప్ గడి కల్లూరు రోడ్ కోరుట్ల లో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులందరికీ ఆరోగ్య శాఖ మార్గదర్శకాల ప్రకారం అల్బెండాజోల్ మాత్రలను పంపిణీ చేశారు. నులి పురుగుల నివారణ ద్వారా పిల్లల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు, పోషకాహారం శరీరానికి సక్రమంగా అందడం, శారీరక మరియు మానసిక ఎదుగుదలకు దోహదపడుతుందని ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు,ఉపాధ్యాయులు అబ్దుల్ రహూఫ్, పూర్ణ చందర్, రాజ్ కుమార్, శ్రీనివాస్,ధన లక్ష్మి, సుమలత, భవాని, ఆశ వర్కర్ అన్నపూర్ణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా అల్బెండజోల్ మాత్రల పంపిణీ

**మంథని, జూలై-13 (ప్రజాతీర్పు)**

జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఒకటి నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు నులి పురుగుల నివారణ కోసం అల్బెండజోల్ మాత్రలను ప్రభుత్వ ఉన్నత పాఠశాల కాలేజీ మైదానం మరియు ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రాంగణంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్ మారుపాక నిహారిక హాజరై విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో ఉన్న మౌలిక సదుపాయాలు, మధ్యాహ్న భోజన నాణ్యత తదితర అంశాలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రాంగణంలో ఉన్న పెద్ద చెట్టు కొమ్మలు విరిగే ప్రమాదం ఉందని ఉపాధ్యాయులు తెలియజేయగా, ఆ చెట్టును తక్షణమే తొలగించే చర్యలు చేపడతామని మున్సిపల్ చైర్మన్ హామీ ఇచ్చారు. విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదిగేలా అన్ని విధాల చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు మున్సిపల్ చైర్మన్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మధ్యస్థాయి ఆరోగ్య సేవల ప్రదాత శంకరమ్మ, సామాజిక ఆరోగ్య అధికారి మేరీ సపూర్ణ, వైద్యుడు విజయ్, బహుళ ప్రయోజనాల ఆరోగ్య విస్తరణ అధికారి ఎం. శ్రీనివాస్, మధ్యస్థాయి ఆరోగ్య సేవల ప్రదాత శ్రావణి, సహాయక నర్సు శ్వేత, ఆరోగ్య సహాయకుడు దామోదర్, ఆశా కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు జంబోజు సమ్మయ్య, లైశెట్టి రాజు, ప్రభుత్వ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేష్, ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్. సుమలత, భరత్ రెడ్డి, ప్రణాళికా సంచాలకుడు కొమురోజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యువజన వ్యతిరేక విధానాలను తిప్పికొడదాం

- కల్లూరు ధర్మేంద్ర ఏఐవైఎఫ్
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) జూలై 13**




కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభు త్వాలు ఎన్నికల సమయంలో యువతకు అనేక హామీలు ఇచ్చినప్పటికీ, ఆచరణలో యువత ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమయ్యారని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర ఆరోపించారు. కరీంనగర్ జిల్లా 16వ మహాసభలు స్థానిక బద్దం ఎల్లారెడ్డి భవన్ లో బ్రాహ్మణపల్లి యుగంధర్ అధ్యక్షతన జరిగింది.మహాసభల ప్రతీకగా ఏఐవైఎఫ్ యువజన సంఘ జెండాను ఉమ్మడిరాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు పైడిపల్లి రాజు ఎగురవేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపరుస్తూ, కాంట్రాక్టీకరణ--ఔట్‌సోర్సింగ్ విధానాలను ప్రోత్సహిస్తూ శాశ్వత ఉద్యోగ అవకాశాలను కుదిస్తోందన్నారు. నాలుగు లేబర్ కోడ్స్, ప్రభుత్వ రంగ ప్రైవేటీకరణ, నియామకాలలో జాప్యం, విద్యా--వైద్య రంగాల వాణిజ్యీకరణ యువత భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఉద్యోగ నియామకాల ప్రక్రియను వేగవంతం చేయడం, ఎన్నికల హామీలను పూర్తిగా అమలు చేయడంలో ఆశించిన పురోగతి సాధించలేదన్నారు . యువతకు ఇచ్చిన హామీలు కార్యరూపం దాల్చేలా ప్రభుత్వం నిర్దిష్ట ప్రణాళిక చేపట్టాలన్నారు. కరీంనగర్ జిల్లా విద్యా, రాజకీయ చైతన్యానికి కేంద్రంగా ఉన్నప్పటికీ, యువత ఎదుర్కొంటున్న సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, హాస్టళ్లలో మౌలిక సదుపాయాల కొరత, గ్రంథాలయాల అభివృద్ధి లోపం, నైపుణ్యాభివృద్ధి కేంద్రాల కొరత, క్రీడా సదుపాయాల లోపం, నిరుద్యోగ యువతకు ఉచిత పోటీ పరీక్షల కోచింగ్ లేకపోవడం వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయన్నారు. జిల్లా పరిశ్రమల్లో స్థానిక యువతకు తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించడం, ప్రభుత్వ ఖాళీలను వెంటనే భర్తీ చేయడం, జిల్లా కేంద్రంలో ఆధునిక యువజన అభివృద్ధి కేంద్రం, స్టడీ సర్కిల్, కెరీర్ గైడెన్స్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఏఐవైఎఫ్ డిమాండ్ చేస్తున్నదన్నారు. కరీంనగర్ లోక్‌సభ సభ్యుడు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ యువత, నిరుద్యోగులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పార్లమెంట్‌లో ఎన్నడూ ప్రస్తావించలేదని ఎద్దేవా చేశారు. సెప్టెంబర్ 8, 9, 10 తేదీలలో యాదగిరిగుట్ట, యాదాద్రి భువనగిరి జిల్లాలో జరగనున్న ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలు యువజన సమస్యల పరిష్కారానికి, విద్య--ఉపాధి హక్కుల సాధనకు, రాజ్యాంగ విలువల పరిరక్షణకు, "ప్రజాస్వామ్య--లౌకిక భారత నిర్మాణానికి కొత్త కార్యాచరణను రూపొందించనున్నట్టు తెలిపారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర మాజీ సహాయ కార్యదర్శి, సీపీఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్.. మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం, నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం యువజన సంక్షేమానికి ప్రత్యేకమైన సమగ్ర విధానం అమలు చేయలేదన్నారు. జిల్లాలో యువత కోసం ప్రత్యేక యువజన కేంద్రాలు, ప్రభుత్వ కోచింగ్ అకాడమీలు, ఉద్యోగ మార్గదర్శక కేంద్రాలు, నైపుణ్యాభివృద్ధి సంస్థలు, పెద్ద ఎత్తున శాశ్వత ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాల్లో గణనీయమైన పురోగతి కనిపించలేదన్నారు . దీంతో వేలాది మంది యువత ఉద్యోగాలు, విద్య కోసం ఇతర నగరాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు . ఈ లోటును ప్రస్తుత ప్రభుత్వం అత్యవసరంగా పూరించాల్సిన బాధ్యత ఉందని వారు డిమాండ్ చేశారు. ఈ మహాసభలో ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోనగిరి మహేందర్, ఏఐఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు రంజిత్ కె సంతోష్ చారి రమ్య శ్రీనివాస్ మురళి స్వాతి తిరుపతి చెంచల రవి అవినాష్ శివ కుమార్ జెట్టి. లావణ్య లతో పాటు 50మంది కార్యకర్తలు పాల్గొన్నారు.



# సర్ పత్రాల ధ్రువీకరణ కార్యక్రమం

## తెలంగాణ ఓటర్లు సద్వినియోగపరచుకోవాలి

### వేముల సాంబయ్య గౌడ్

**నర్సంపేట జూలై 13 ప్రజా తీర్పు**

నర్సంపేట పట్టణంలోని 29వ డివిజన్లో బూత్ నెంబర్ 159, 160, 161 బూతులకు చెందిన బి ఎల్ ఓ, బి ఎల్ ఎ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరూ సర్ కార్యక్రమం ద్వారా తమరి ఓటరు సవరణ సకాలంలో చేసుకుని భారతదేశ పౌరులుగా నిరూపించుకోవాలని లేనిపక్షంలో ఓటు కోల్పోవడం ద్వారా ప్రభుత్వ పథకాలను కోల్పోతారని అన్నారు అంతేకాకుండా ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓటు ఉన్నప్పుడు ఒకటి మార్చుకొని ఒకటి మాత్రమే ఉంచుకోవాలని ఒక్క వ్యక్తికి రెండు చోట్ల ఓటు ఉంటే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని కావున ప్రజలు గమనించాలని కోరారు కార్యక్రమంలో 159 బి ఎల్ వో కక్కెర్ల దేవమణి, 160 బి ఎల్ ఓ మూల త్రివేణి, 161 బిఎల్ఓ బొంకూరు హైమావతి 29వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తోకల శ్రీనివాస్ నాంపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ జీజుల కార్తీక్ వేముల బిక్షపతి కొండ్ల కార్తీక్ కొదిరిపాక గణేష్, ఆశా వర్కర్ వడ్లకొండ సరిత మరియు డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.



# జమ్మికుంట బాలుర పాఠశాలలో ఘనంగా డి-వార్మింగ్ మందుల పంపిణీ

- ప్రభుత్వ ఉచిత డి-వార్మింగ్ మందులను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలి:
- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్

**జమ్మికుంట, జూలై 13 ప్రజాతీర్పు**

పట్టణ పరిధిలోని బాలుర ప్రభుత్వ పాఠశాలలో సోమవారం విద్యార్థులకు డి-వార్మింగ్ (నులిపురుగుల నివారణ) మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ హాజరై, విద్యార్థులకు ఉచితంగా లభించే డి-వార్మింగ్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలనే తేడా లేకుండా విద్యార్థులందరి ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా ఈ డి-వార్మింగ్ మందులను ఉచితంగా అందిస్తోందని తెలిపారు. విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే ఉద్దేశ్యంతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. నులిపురుగుల నివారణతోనే పిల్లల్లో రక్తహీనత తగ్గి, చురుగ్గా ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మాచర్ల రాజు, మండల విద్యాధికారి , పాఠశాల ఉపాధ్యాయులు సురేష్, స్థానిక వైద్యురాలు చందన, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.



# అభివృద్ధికి ప్రజలందరు సహకరించాలి.. మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్

**మంథని, జూలై-13 (ప్రజాతీర్పు)**

మంథని పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దే లక్ష్యంతో చేపట్టిన మున్సిపల్ రోడ్డు విస్తరణ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా సోమవారం కూల్చివేత కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ, ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ, సహకారంతో బ్రిడ్జి నుండి డిపో వరకు, అలాగే డిపో నుంచి పోచమ్మవాడ లింక్ రోడ్డు వరకు ప్రజల సౌకర్యార్థం 90 అడుగుల వెడల్పుతో రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. రోడ్డు విస్తరణలో భాగంగా తమ భవనాన్ని స్వచ్ఛందంగా తొలగించేందుకు ముందుకు వచ్చిన మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, ముస్కుల సురేందర్ రెడ్డి, ముస్కుల జనార్ధన్ రెడ్డిలను ఆయన అభినందించారు. ఇదే విధంగా మిగిలిన ప్రజలు కూడా పట్టణ అభివృద్ధి కోసం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఇంటిగ్రేటెడ్ మార్కెట్, నాన్ వెజ్ మార్కెట్, స్మశానవాటికతో పాటు పలు అభివృద్ధి పనులను రానున్న పుష్కరాల నాటికి పూర్తి చేయడానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. మంథని సమగ్ర అభివృద్ధికి ప్రజలందరు మున్సిపాలిటీకి, పాలకవర్గానికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# బీజేపీ 'సర్' అసెంబ్లీ కోఆర్డినేటర్‌గా గొట్టెముక్కల సురేష్ రెడ్డి

- పెద్దపల్లి నియోజకవర్గానికి మండల ఇన్‌ఛార్జిల నియామకం

**(దుర్గం నగేష్, ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూలై 13**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు ఆదేశాల మేరకు పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి 'సర్' అసెంబ్లీ కోఆర్డినేటర్‌తో పాటు మండల ఇన్‌ఛార్జిలను నియమించినట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి తెలిపారు. ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. నియామకాల ప్రకారం గొట్టెముక్కల సురేష్ రెడ్డిని పెద్దపల్లి అసెంబ్లీ 'సర్' కోఆర్డినేటర్‌గా నియమించారు. అలాగే శివంగారి సతీష్‌ను పెద్దపల్లి టౌన్, దాది సంతోష్‌ను పెద్దపల్లి రూరల్, నల్ల మనోహర్ రెడ్డిని కల్వశ్రీరాంపూర్--ఓదెల మండలాలు, ఎస్. మహేందర్‌ను సుల్తానాబాద్ టౌన్, కసగోని నిర్మలను సుల్తానాబాద్ రూరల్, అమరగాని ప్రదీప్‌ను జూలపల్లి, తీగల అశోక్ గౌడ్‌ను ఎలిగేడు మండల ఇన్‌ఛార్జిలుగా నియమించారు. ఓదెల మండలానికి అర్జున్ రామ్‌జాను సబ్ ఇన్‌ఛార్జిగా నియమించారు. ఈ సందర్భంగా కర్రె సంజీవరెడ్డి మాట్లాడుతూ, పార్టీ బలోపేతంతో పాటు 'సర్' కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంలో నియమిత నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రాష్ట్ర నాయకత్వం అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించి పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.

# జర్నలిస్టుల విద్యార్థులకు ఫీజు రాయితీ, హెల్త్ కార్డులు ఇవ్వాలి

- ప్రభుత్వానికి డీజేఎఫ్ నాయకుల విజ్ఞప్తి

**(దుర్గం నగేష్, ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూలై 13**




రాష్ట్రంలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డెమోక్రటిక్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (డీజేఎఫ్) నాయకులు డిమాండ్ చేశారు. జర్నలిస్టుల పిల్లలకు విద్యా ఫీజుల్లో రాయితీ లేదా ఫీజు రీయింబర్స్‌మెంట్ కల్పించడంతో పాటు, జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. సోమవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడం, గృహ స్థలాలు కేటాయించడం, జర్నలిస్టుల సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న హామీలను వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. పలుమార్లు ప్రభుత్వ దృష్టికి సమస్యలను తీసుకెళ్లినా పరిష్కారం లభించకపోవడంతో జర్నలిస్టుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని పేర్కొన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల కుటుంబాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు ఫీజు రాయితీ, ఆరోగ్య సేవల కోసం హెల్త్ కార్డులు, సంక్షేమ నిధుల అమలు వంటి అంశాలపై ప్రభుత్వం తక్షణ నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డీజేఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రావు జాదవ్, రాష్ట్ర అధ్యక్షుడు ఏనుగు మల్లారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహంకాళి సంపత్, బైలా కమిటీ ఉపాధ్యక్షుడు అరికిల్ల జయ కుమార్, జిల్లా అధ్యక్షుడు కల్లెపల్లి కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు కన్నం అవినాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్, కోశాధికారి నవీన్ కుమార్, ప్రచార కార్యదర్శి కల్లెపల్లి సతీష్, మంచిర్యాల జిల్లా కన్వీనర్ రామడుగు కొమరయ్య, పెరుక నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు హాజరై జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఏకగ్రీవంగా కోరారు.

# ఆంక్షలు లేకుండా.. అర్హులైన ప్రతీ జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు ఇవ్వాలి

- వెంటనే ఇండ్లు, ఇండ్ల స్థలాలను కేటాయించాలి
- రైల్వే పాసుల కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సిఫారసు చేయాలి
- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు చంద్రశేఖర్, దయాసాగర్

**నర్సంపేట, జూలై 13, ప్రజా తీర్పు ప్రతినిధి**




అర్హులైన ప్రతీ జర్నలిస్టుకు ఆంక్షలు లేకుండా అక్రిడిటేషన్ కార్డు ఇవ్వాలని, జర్నలిస్టులకు వెంటనే ఇండ్లు, ఇండ్ల స్థలాలను కేటాయించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యదర్శులు ఈ. చంద్రశేఖర్, బొక్క దయాసాగర్ అన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం వరంగల్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు పోడేటి అశోక్ అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి, టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా ఇన్చార్జి ఈ. చంద్రశేఖర్ మాట్లాడుతూ జర్నలిస్టులకు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు రైల్వే పాసుల కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సిఫారసు చేయాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన జర్నలిస్టులకు వెంటనే ఇండ్లు, ఇండ్లస్థలాలు ఇవ్వాలని కోరారు. జర్నలిస్టులకు అన్ని ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో చెల్లుబాటు అయ్యే విధంగా వైద్య సేవలు అందించాలని, హెల్త్‌కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ బస్సులతో పాటు మెట్రో రైల్ పాసులను సైతం ఉచితంగా ఇవ్వాలన్నారు. మహిళా జర్నలిస్టులకు పని ప్రదేశం నుంచి ఇంటికి రాత్రి వేళలో రవాణా సౌకర్యం అందించాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులపై దాడులను నియంత్రించాలని, జిల్లాల్లో అటాక్స్ కమిటీలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 15 న జరుగబోయే 'ఛలో ఐ అండ్ పీఆర్ కార్యాలయం' కార్యక్రమానికి జర్నలిస్టులు భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

**అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ డబుల్ బెడ్ రూంలు ఇవ్వాలి..**

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ డబుల్ బెడ్ రూంలు ఇవ్వాలని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూంలు ఇవ్వడాన్ని టీడబ్ల్యూజేఎఫ్ స్వాగతిస్తోందని చెప్పారు. కానీ ఏ ఒక్క జర్నలిస్టుకు అన్యాయం జరుగకుండా అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇచ్చి మంత్రి కొండా సురేఖ న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఉచిత విద్యను అందించేలా ప్రభుత్వం ఆదేశాలివ్వాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారులు ఇచ్చిన సర్కులర్ ను ప్రైవేట్, కార్పొరేట్ యాజమాన్యాలు పరిగణలోకి తీసుకొనేలా ఆదేశాలివ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమం లో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఈసీ సభ్యుడు మచ్చిక వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్, జిల్లా కోశాధికారి గాయపు రాజు రెడ్డి, జాతీయ కౌన్సిల్ సభ్యుడు అనంతుల రమేష్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఈర్ల సురేందర్, కుమార్, జిల్లా ఆఫీస్ బేరర్స్ కొమ్ము రాజు, కే వెంకట్, మెదరబోయిన శ్రీనివాస్, విజయ్ భాస్కర్ రెడ్డి,కుంటమల్ల అరవింద్, గడ్డం భాస్కర్, బీ.కిరణ్,, కల్లెపు వెంకటేశ్వర్లు, మచ్చిక రమేష్, నాగరాజు, ఈదుల కృష్ణ, షేక్ జాఫర్, రవి, చంద్రశేఖర్, సునీల్, రమేష్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్యవంతమైన బాల్యానికి నులిపురుగుల నివారణే మార్గం

- మండల వైద్యాధికారి డా. పి. లవ కుమార్

**( ఎలుక భగవాన్ యాదవ్,ప్రజాతీర్పు, ఎండపల్లి)జూలై 13:**

విద్యార్థుల, చిన్నారుల సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణ కోసం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా వైద్యారోగ్య శాఖ ఆదేశాల మేరకు ఎండపల్లి మండలంలోని అన్ని అంగన్ వాడి, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ చేసినట్లు మండల వైద్యాధికారి డా. పల్లేర్ల లవ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా డా. లవ కుమార్ మాట్లాడుతూ పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు నులిపురుగులు ప్రధాన అడ్డంకిగా మారుతయని తెలిపారు. అపరిశుభ్రత, పారిశుధ్య లోపం కారణంగా పిల్లల కడుపులోకి చేరే ఈ పరాన్నజీవులు వారు తీసుకునే ఆహారంలోని పోషకాలను హరించి వేస్తాయని, దీనివల్ల రక్తహీనత, పోషకాహార లోపం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలని, తమ పిల్లలకు తప్పనిసరిగా ఈ మాత్రలు వేయించి ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. ఎండపల్లి మండలంలో అంబారిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 5400 విద్యార్థులు, చిన్నారులకు గాను సుమారుగా 5290 (98%) ఆల్బెండజోల్ మాత్రలు వేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకురాలు మనోరమ, ఆయా గ్రామాల ఏఎన్ఎంలు చంద్రకళ, సునీత,విజయ లక్ష్మి, వినోద, ఆశావర్కర్లు జె. లక్ష్మి, జి. విజయ,డి. నర్మద, జ్యోతి, బి. జమున, డి.విమల, కవిత, ప్రమీల,ఎస్.లక్ష్మీ, రాజేశ్వరి,డి. విజయ, మమత, కనుకవ్వ, ఎ. సరళ, ఆయా గ్రామాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్ వాడి కార్యకర్తలు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## 10 వార్డు ఓటర్ ఎన్యూమరేషన్ సెంటర్ సందర్శించిన...ఆర్డీవో ఉమారాణి

- ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ శృతి.
- 10 వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్.

**నర్సంపేట జూలై 13 ప్రజా తీర్పు**

నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 10 వార్డులో 172 బూత్ గత పది రోజులుగా నిర్వహిస్తున్న ఓటర్ ఎన్యూమరేషన్ సెంటర్ ని ఆర్డీవో ఉమారాణి, 10 వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్ సందర్శించడం జరిగింది. అనంతరం ఆర్డీవో ఉమారాణి మాట్లాడుతూ ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు మరియు తొలగింపులకు సంబంధించిన ప్రత్యేక కార్యక్రమం ముమ్మరంగా సాగుతోంది. 172 పోలింగ్ స్టేషన్ లో బిఎల్ఓ లు మరియు బిఎల్ఎలు సార్ ప్రక్రియ ఆధ్వర్యంలో ఈ ఓటరు చైతన్య కార్యక్రమాన్ని బాగా నిర్వహిస్తున్నారని అన్నారు. వార్డులోని ప్రజలకు ఓటరు నమోదు ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తున్నారుని అర్హులైన ప్రతి ఒక్కరి పేరును ఓటరు జాబితాలో నమోదు చేసేందుకు అవసరమైన దరఖాస్తు ఫారాలను క్షేత్రస్థాయిలోనే నింపించి, ప్రజలకు పూర్తి సహకారాన్ని అందించడం అభినందనీయం అని అన్నారు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని 10 వార్డులో బి ఎల్ ఏ. లు విజయవంతంగా 11 రోజులుగా సెంటర్ ఏర్పాటు చేయడం మంచి పరిణామం అని అన్నారు, జాబితాలో పేరు లేని వారు, చిరునామా మార్పు, వివరాల సవరణ వినియోగించుకోవాలని కోరారు. 172 బూత్ ఎక్కువగా అప్లికేషన్లు ఆన్లైన్ చేశారని, మొత్తం పూర్తయ్యేలా కృషి చేయాలని కోరారు . లిఈ కార్యక్రమంలో, 10 వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్ జూనియర్ అసిస్టెంట్ సంజీవ, బి ఎల్ ఓ సువర్ణ, బి ఎల్ ఏ లు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## జడ్పీ సీఈఓపై కలెక్టర్‌కు ఫిర్యాదు

- హెడ్‌క్వార్టర్స్‌లో నివసించడం లేదని ఆరోపణలు..
- హెచ్ఆర్ఏ రికవరీ చేయాలని విజ్ఞప్తి

**(దుర్గం నగేష్, ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూలై 13**



పెద్దపల్లి జిల్లా ప్రజా పరిషత్ (జడ్పీ) ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈఓ) కె. నరేందర్‌పై ప్రభుత్వ నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు అందింది. హెడ్‌క్వార్టర్స్ పరిధిలో నివసించకుండా సొంత జిల్లా నుంచి ప్రతిరోజూ రాకపోకలు సాగిస్తూ విధులు నిర్వహిస్తున్నారని ఆరోపిస్తూ సముద్రాల రమేష్ సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, కె. నరేందర్ జూలై 2023లో పెద్దపల్లి జిల్లాకు బదిలీపై వచ్చినప్పటి నుంచి జిల్లా ప్రధాన కార్యాలయంలో నివసించకుండా మంచిర్యాల జిల్లాలోని తన స్వగృహం నుంచే విధులకు హాజరవుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగులు విధులు నిర్వహించే ప్రధాన కార్యాలయ పరిధిలోనే నివసించాలని సేవా నిబంధనల్లో స్పష్టంగా ఉన్నప్పటికీ, వాటిని పాటించడం లేదని పేర్కొన్నారు. అలాగే, ఆంధ్రప్రదేశ్/తెలంగాణ సివిల్ సర్వీసెస్ నిబంధనలతో పాటు ఆర్థిక, ప్రణాళిక శాఖ జారీ చేసిన జీవో నెం.20 (తేదీ: 08-02-2001) ప్రకారం హెడ్‌క్వార్టర్స్‌లో నివసించని ఉద్యోగికి ఇంటి అద్దె భత్యం (హెచ్ఆర్ఏ) పొందే అర్హత ఉండదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గత మూడు సంవత్సరాలుగా పొందిన హెచ్ఆర్ఏ మొత్తాన్ని రికవరీ చేయడంతో పాటు, వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి నిబంధనల మేరకు క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారు జిల్లా కలెక్టర్‌ను కోరారు.



## స్థూపం స్థలాన్ని కాపాడి స్మృతి వనం ఏర్పాటు చేయాలి

**సిద్దిపేట్ జిల్లా హుస్నాబాద్ జులై 13 ప్రజాతీర్పు**

పట్టణంలోని స్థూప స్థలాన్ని కబ్జాదారుల నుండి కాపాడి అమరుల స్మృతి వనం నిర్మాణం కొరకు కృషి చేయాలని కోరుతూ హుస్నాబాద్ అమరుల స్థూప స్థల సాధన కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో ఆర్డీవోకు, మున్సిపల్ కమిషనర్ కు వేరువేరుగా వినతి పత్రాలు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ రిఫార్మ్స్ సీలింగ్ యాక్ట్ 1973 ప్రకారం సర్వేనెంబర్ 1189 , 275 లలో అదనపు భూమి కేటాయింపులపై సమగ్ర విచారణ చేయాలని కోరారు. భూమి మొత్తం ఎంత ఉంది. ఇందులో సీలింగ్ ఎంత? పేదలకు ఇచ్చినది ఎంత? వాటి హద్దులతో పాటు, భూమి మరల భూ యజమానికి ఎట్లా మారింది తదితర విషయాలపై విచారణ చేయాలన్నారు. స్థూప స్థలాన్ని కబ్జాదారుల నుండి కాపాడి అమరుల స్మృతి వనం కొరకు కృషి చేయాలని ఆర్డీవో కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. కాగా వివాద స్థలం భూమిలో అక్రమ గృహ నిర్మాణం చేశారని అభ్యంతరం తెలపడం వల్ల మున్సిపాలిటీ మొదటి నోటీసు ఇచ్చిన విషయాన్ని కమిషనర్ దృష్టికి తీసుకెళ్తే, రెండవ నోటీసు ఇచ్చి తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి, కో చైర్మన్లు గడిపే మల్లేష్, అన్వర్, గాదెపాక రవీందర్, ముక్కెర సంపత్, రాజేశం ప్రధాన కార్యదర్శి మేకల వీరన్న యాదవ్, కార్యదర్శులు గూడ పద్మ, బండి పుష్ప, మురళి, కుమారస్వామి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## విచారణ తరువాత చర్యలు ఉంటాయి

**ఇసుక టిప్పర్ లను తహసీల్దార్ కార్యాలయానికి తరలింపు**

**(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట)జులై 13**

పోత్తూరు ఇసుక రీచ్ యందు ఫుల్ రిజర్వాయర్ లెవెల్ దాటి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు ఇసుక తీసుతున్నారని పోత్తూరు గ్రామస్తులు ఆందోళన చేస్తున్న క్రమములో, 3 టిప్పర్స్ ని తహసీల్దార్ కార్యాలయము యందు సేఫ్ కస్టడీ నిమిత్తం ఉంచడము జరిగింది. ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు వర్క్ ఆర్డర్ సంబంధించి డాకుమెంట్స్ రేపు సమర్పిస్తాము అన్నారు, వాటిని పరిశీంచిన తరువాత తదుపరి చర్యలు తీసుకోనబడును అని తహసీల్దార్ రాచకట్ల సురేష్ తెలియజేసారు.

## సుప్రీంకోర్టు మధ్యవర్తిత్వం వద్దు!

ఉత్తరప్రదేశ్‌లోని మూడు మందిర్-మసీదు వివాదాల విషయంలో మధ్యవర్తిత్వం వహిస్తామన్న సుప్రీంకోర్టు ప్రతిపాదనను హిందూ, ముస్లిం పక్షాలు రెండూ తిరస్కరించాయి. వారణాసిలో జ్ఞానవాపి మసీదు, మథురలోని శ్రీకృష్ణజన్మభూమి షాహీ ఈద్గా, సంభల్‌లో షాహీ జామా మసీదు వివాదాలు కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ వివాదాల విషయంలో శాంతియుత పరిష్కారం కనుగొనేందుకు, ఉభయ పక్షాల అంగీకారాన్ని కోరుతూ.. సుప్రీంకోర్టు 'సమాధాన్ సమారోహ్ 2026' కార్యక్రమంలో భాగంగా మధ్యవర్తిత్వం వహిస్తామని ప్రతిపాదిస్తూ ఒక లేఖ పంపినట్టు బార్ అండ్ బెంచ్ వెల్లడించింది.



## రాజారాం పల్లిలో షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

- బాధితుడికి రూ. 10,000 ఆర్థిక సాయంతో పాటు వంట సామాగ్రి అందజేసినా మండల కాంగ్రెస్ నాయకులు

**( కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్ )జూలై 13**

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం రాజారాం పల్లి గ్రామంలో మదాసు మల్లేశం కు చెందిన ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదవశాత్తు పూర్తిగా కాలిపోయింది . ఈ ప్రమాదంలో ఇంట్లోని సామాగ్రి, నిత్యావసర వస్తువులు పూర్తిగా బూడిదయ్యాయి.ఈ దారుణ సంఘటన గురించి తెలుసుకున్న పెగడపల్లి మండల కాంగ్రెస్ నాయకులు వెంటనే స్పందించి, ఈ విషయాన్ని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారి దృష్టికి తీసుకెళ్లారు. బాధితుడి పరిస్థితి పై మంత్రి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి వారికీ తక్షణ సహాయం చేయాలనీ ఆదేశించారు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారి ఆదేశాల మేరకు, మండల కాంగ్రెస్ నాయకులు రాజారాం పల్లి గ్రామంలోని బాధితుడు మదాసు మల్లేశం ఇంటిని సందర్శించారు. ప్రమాద స్థలాన్ని పరిశీలించి, బాధితుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ ఇస్లావత్ రమేష్ నాయక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కడారి తిరుపతి మరియు కాంగ్రెస్ నాయకుల సమక్షంలో బాధితుడి కుటుంబానికి తక్షణ ఉపశమనం కోసం రూ. 10,000 (పది వేల రూపాయలు) నగదు.వంట సామాగ్రిని అందజేశారు. రానున్న రోజుల్లో బాధితుడి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని, ప్రభుత్వ పరంగా ఇందిరమ్మ ఇల్లు కూడా మంజూరు చేయిస్తామని ఈ సందర్భంగా నాయకులు హామీ ఇచ్చారు.పాల్గొన్న నాయకులు:ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఇస్లావత్ రమేష్ నాయక్, ఉప సర్పంచ్ ఎగుర్ల మహేందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కడారి తిరుపతి, స్థానిక కాంగ్రెస్ నాయకులు మిట్టపల్లి రాజేందర్ రెడ్డి, లింగాపూర్ మాజీ ఎంపిటిసి పూసాల శోభ తిరుపతి, ఎడుమొట్లపల్లి మాజీ సర్పంచ్ ఇస్లావత్ రవి నాయక్,రాజారాంపల్లి మాజీ సర్పంచ్ భూపతి రాములు రెడ్డిసంఘం అధ్యక్షులు సింగిరెడ్డి నందిరెడ్డి ఏఎంసి డైరెక్టర్లు లింగంపేల్లి మహేష్, చెట్ల కిషన్, చాట్ల విజయ భాస్కర్,వెంగలాయిపేట ఉప సర్పంచ్ కుంచె రాజేందర్ కాంగ్రెస్ ఓబిసి సెల్ అధ్యక్షులు దికొండ మహేందర్, ఎస్టీ సెల్ అధ్యక్షులు నాగవత్ తిరుపతి నాయక్, నాయకులు బాదినేని మల్లయ్య మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విశిష్ట ఫౌండేషన్ జి వి మాల్ ఆధ్వర్యంలో...

- నేరడ ఆదర్శ పాఠశాల మరియు కళాశాలల్లో స్పోర్ట్స్ డ్రస్సుల వితరణ...

**కురవి జూలై 13(ప్రజా తీర్పు విలేఖరి):**



కురవి మండలం లోని నేరడ ఆదర్శ పాఠశాల మరియు జూనియర్ కళాశాల లో సోమవారం నాడు విశిష్ట ఫౌండేషన్ జీవి మాల్ ఖమ్మం వాస్తవ్యులు పాఠశాల నందు యాభై (50) కి పైగా స్పోర్ట్స్ డ్రస్సుల వితరణ కార్యక్రమం జరిగిందని ప్రిన్సిపల్ డాక్టర్ వై.శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.వై.శ్రీకాంత్ మాట్లాడుతూ... పాఠశాలలో జాతీయ స్థాయి వరకు మూడు సార్లు మరియు రాష్ట్ర స్థాయి వరకు పది నుంచి 15 సార్లు జిల్లా స్థాయిలో విద్యార్థినీ,విద్యార్థులు ఆసక్తిగా ఉన్నారని,పెనుగొండ ఉపేందర్ సార్ సహకారంతో తెల్లాకుల కోటేశ్వరరావు తెలుగు(పిజీటీ) కోరిక మేరకు ఖమ్మం వాస్తవ్యులైన విశిష్ట ఫౌండేషన్ జీవి మాల్ గుర్రం సీతా మహాలక్ష్మి శ్రీనివాస్ మరియు కుటుంబ సభ్యుల శశికళ లీలా లాస్య లను కలవడం జరిగిందని వారు విద్యార్థులకు ఆటల పట్ల ఉన్న ఆసక్తిని గమనించి తప్పకుండా వారి వంతు సహాయాన్ని అందిస్తారని హామీ ఇచ్చారు.గతంలో ఇచ్చిన హామీ మేరకు సోమవారం నాడు పాఠశాల మరియు కళాశాలలో వివిధ విద్యార్థిని విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ కోడ్ ని మరియు ట్రాక్లను యాభై (50)కి పైగా అందించి విద్యార్థిని విద్యార్థు లకు ఉన్నటువంటి ఆసక్తిని పెంపొందించాలని వారు కోరారు పిల్లలు మానసికంగా ఉత్సాహంగా ఉండాలంటే శారీరకంగా ఆటలు యొక్క అవసరాన్ని విద్యార్థినీ,విద్యార్థులకు విశిష్ట ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు ఫౌండర్ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి విశిష్ట ఫౌండేషన్ సభ్యులను ప్రిన్సిపాల్ ఉపాధ్యాయినీ వైస్ ప్రిన్సిపల్ ఈ.అరుణశ్రీ,ఉపాధ్యాయులు మరియు పిడి అదేవిధంగా గ్రామ సర్పంచ్ ఇరుగు గౌతమి,ఉపసర్పంచ్ వెంకన్న,మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఫౌండేషన్స్ చైర్మన్ మరియు సభ్యులు షేక్ జానీ మియా కురవి మండల విద్యాశాఖ అధికారి బాలాజీ వారిని సత్కరించారు.ఇలాంటి కార్యక్రమాలు చేసిన విశిష్ట ఫౌండేషన్ సేవలను జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ మూర్తి అభినందించారు.



# నులిపురుగుల నివారణతోనే విద్యార్థుల ఆరోగ్యం క్షేమం

**హుస్నాబాద్ జులై13 ప్రజా తీర్పు**

జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా చిగురుమామిడి మండలంలోని సుందరగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నిహారిక,ఆధ్వర్యంలో ప్రైమరీ స్కూల్ లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు మింగించారు.ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్, గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.... చిన్నారుల్లో నులిపురుగుల వల్ల రక్తహీనత, విరోచనాలు, పోషకాహార లోపం, ఎదుగుదల మందగించడం తదితర సమస్యలు ఏర్పడతాయని తద్వారా చదువుల్లో,ఆటల్లో వెనుకబడి పోవడం వంటి సమస్యలు ఏర్పడతాయన్నారు. నేటి విద్యార్థులే రేపటి భారత దేశ పౌరులు కాబట్టి వైద్య సిబ్బంది మరియు ఉపాధ్యాయ సిబ్బంది సమన్వయంతో పిల్లల్లో ఆరోగ్యాభివృద్ధికి మాత్రలు తోడ్పడతాయని సూచించారు. ఆహారం తీసుకునే ముందు తప్పనిసరిగా చేతులు పరిశుభ్రం చేసుకోవాలని, బహిరంగ ప్రదేశాలలో మలమూత్ర విసర్జన చేయరాదని, నులిపురుగుల నివారణకు బాలబాలికలు తప్పనిసరిగా ప్రతి 6 నెలలకు ఒకసారి ప్రభుత్వం ఉచితంగా అందించే ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవాలని పిల్లలకు సూచించారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఏఎంసీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, సర్పంచ్ జంగా శిరీష, ఉప సర్పంచ్ మెడబోయిన రాజు, వార్డ్ మెంబర్లు , వైద్యాధికారి, నిహారిక, ఏఎన్ఎం నిర్మల జ్యోతి, ప్రధానోపాధ్యాయులు,ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు ఎనగందుల లక్ష్మణ్,మరియు ప్రజలు పాల్గొన్నారు.



# నులిపురుగుల నివారణతోనే విద్యార్థుల ఆరోగ్యం క్షేమం

- జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా
- 16 వ విడత కార్యక్రమాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్, ఏఎన్ఎం కటాక్షమ్మ...

**కురవి జులై 13 (ప్రజా తీర్పు విలేఖరి)**

కురవి మండలం లోని మోదుగుల గూడెం గ్రామంలో జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా మోదుగుల గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా ప్రజా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇందులో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు మింగించారు.చిన్నారుల్లో నులిపురుగుల వల్ల రక్తహీనత, విరోచనాలు, పోషకాహార లోపం,ఎదుగుదల మందగించడం తదితర సమస్యలు ఏర్పడతాయని తద్వారా చదువుల్లో,ఆటల్లో వెనుకబడి పోవడం వంటి సమస్యలు ఏర్పడతాయి.నేటి విద్యార్థులే రేపటి పౌరులు కాబట్టి వైద్య సిబ్బంది మరియు ఉపాధ్యాయ సిబ్బంది సమన్వయంతో పిల్లల్లో ఆరోగ్యాభివృద్ధికి మాత్రలు తోడ్పడతాయి.ఇంకా ఆహారం తీసుకునే ముందు తప్పనిసరిగా చేతులు పరిశుభ్రం చేసుకోవాలని,బహిరంగ ప్రదేశాలలో మలమూత్ర విసర్జన చేయరాదని,నులిపురుగుల నివారణకు బాలబాలికలు తప్పనిసరిగా ప్రతి 6 నెలలకు ఒకసారి ప్రభుత్వం ఉచితంగా అందించే ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవాలని పిల్లలకు సూచించారు.ఈ కార్యక్రమంలో మోదుగుల గూడెం గ్రామ సర్పంచ్ చింతమల్ల ప్రవీణ్ కుమార్, ఏఎన్ఎం కటాక్షమ్మ, రెండో ఏఎన్ఎం కూమారి దేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం సత్యనారాయణ చారి,ఎపిపిసి చైర్మన్ కొత్త శారద,ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు సలీం, ఇందిరా,ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ నిర్వహించిన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూలై 13**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ బిజినెస్ ఆఫీస్ సూర్యాపేట మరియు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమక్షంలో స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ శాలరీ ప్యాకేజ్ అకౌంట్ గురించి అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ప్రతి ఒక్క స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయ్ తమ శాలరీ జమ అయ్యే అకౌంట్ ని (స్టేట్ గవర్నమెంట్ సాలరీ ప్యాకేజ్ ) అకౌంట్ గా మారితేనే బ్యాంక్ వారు ప్రొవైడ్ చేసే కోటి రూపాయల యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ మరియు అదనంగా ఇతర బెనిఫిట్స్ తో పాటుగా ఎంప్లాయ్ కుటుంబ సభ్యులకు కూడా వర్తించే విధంగా ఎస్ బి ఐ రిస్తే అకౌంట్ పొందే అవకాశం ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ అనిల్ కుమార్, ఏజీఎమ్ నితిన్ కుమార్ మాలేత్కర్ , చీఫ్ మేనేజర్ అరుంధతి, మేనేజర్ నీలిమ మరియు బ్రాంచ్ మేనేజర్ రామారావు పాల్గొనారు.

# ఇరాన్ జలాంతర్గామిపై అమెరికా దాడి

హెర్ముజ్ జలసంధిలోని నైరుతి తీరంలో ఉన్న బందర్ అబ్బాస్ నౌకా స్థావరం వద్ద గల ఒక జలాంతర్గామి, నౌకల నిర్వహణ కేంద్రాన్ని సముద్ర డ్రోన్లు ధ్వంసం చేశాయని అమెరికా సైనిక కేంద్ర కమాండ్ సోమవారం ప్రకటించింది. సెంట్రల్ కమాండ్ తన సోషల్ మీడియా పోస్ట్లో ఒక వీడియోను పంచుకుంటూ మూడు కార్సెయిర్ మానవరహిత ఉపరితల నౌకలను ఉపయోగించి ఈ దాడులు చేసినట్లు తెలిపింది. యుద్ధ కార్యకలాపాలలో అమెరికా దళాలు సముద్ర డ్రోన్లను ఉపయోగించడం ఇదే మొదటిసారి అని పేర్కొంది.

# మేడ్చల్ కలెక్టరేట్ ఎదుట టీడబ్ల్యూజేఎఫ్ ధర్నా

- అమలుకు నోచుకోని జర్నలిస్టుల సంక్షేమ హామీలు..
- అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాల హామీలు వెంటనే అమలు చేయాలి

**(వినోద్, ప్రజా తీర్పు,మేడ్చల్ జిల్లా ప్రతినిధి) జూలై 13 :**




మేడ్చల్ జిల్లా జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిర్దిష్ట కాలపరిమితిలో అమలు చేయాలని, మీడియా స్వేచ్ఛను పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ టీడబ్ల్యూజేఎఫ్, ఆధ్వర్యంలో సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టులు ధర్నా నిర్వహించారు. రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన సంక్షేమ హామీలు ఏళ్లుగా పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు ఎస్కే సలీమా, గుమ్మడి ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, జిల్లా కార్యదర్శి బనావత్ రవి నాయక్ మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. అర్హులైన జర్నలిస్టులందరికీ వెంటనే అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని, సమర్థవంతమైన హెల్త్ కార్డులు అందించాలని, జర్నలిస్టుల పిల్లలకు పాఠశాల ఫీజుల్లో రాయితీలు కల్పించాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలనే హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ అనేక సమస్యలను వెలుగులోకి తీసుకొస్తున్న మీడియా ప్రతినిధుల సంక్షేమం విషయంలో నిర్లక్ష్యం తగదని నాయకులు పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి ఇచ్చిన హామీలు ప్రకటనలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అమలయ్యేలా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించే చర్యలను నిలిపివేసి, జర్నలిస్టులు స్వేచ్ఛగా, నిర్భయంగా తమ వృత్తి బాధ్యతలను నిర్వహించే వాతావరణాన్ని ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తామని నాయకులు హెచ్చరించారు. అనంతరం జర్నలిస్టుల సమస్యలు, ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, ఫెడరేషన్ ప్రతినిధులు, వివిధ పత్రికలు, టీవీ ఛానళ్లు, డిజిటల్ మీడియా సంస్థలకు చెందిన జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మల్లికార్జున నగర్ లో ఉన్న యు ఎల్సీ సి సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

**(వినోద్, ప్రజా తీర్పు, మల్కాజిగిరి, మేడ్చల్ జిల్లా) జులై 13**

గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్ లో నెలకొన్న యు ఎల్ సి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ మల్లికార్జున నగర్ కాలనీవాసులు సోమవారం మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డిని తన నివాసంలో కలిసి కోరారు. మల్లికార్జున నగర్ లో సుమారు 170 ఇండ్లు యూఎల్సి లో ఉన్నాయని గత 40, 50 సంవత్సరాలుగా ఈ సమస్య తమకు తీవ్రంగా ఇబ్బంది కలిగిస్తుందని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మల్లికార్జుననగర్ కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఇటీవలే మల్కాజ్గిరి లో దీర్ఘకాలికంగా నెలకొన్న యూఎస్ సమస్య పరిష్కారం చేయాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిశామని మల్కాజ్గిరి నియోజకవర్గంలో ఉన్న సమస్య పరిష్కారానికి చర్యలు చూపుతాం అని మంత్రి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే కాలనీవాసులకు తెలిపారు త్వరలో యూఎస్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తారని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు మేకల రామ యాదవ్ మల్లికార్జున గారు కాలనీవాసులు వెంకటయ్య ,అచ్యుతరావు, గోపాల్ రెడ్డి,సత్యనారాయణ,రాజలిగాం,శేషుబాబు,మనోహర్ ,ఎస్వీఆర్ వెంకట్,భాను,కిషాన్,మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# మోదీ సర్కార్‌పై సమరభేరి.. పార్లమెంట్ సమావేశాల వేళ నిరసనల సెగ

- 20న జంతర్ మంతర్ వేదికగా పోరుబాట
- ప్రధాన్ రాజీనామా కోసం సీజేపీ పార్లమెంట్ మార్చ్




ఈ నెల 20 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభవం కానున్న వేళ కేంద్రంలోని మోదీ సర్కార్‌కు వివిధ వర్గాల నుంచి నిరసన సెగ ఎదురవుతున్నది. దేశ రాజధానిలో నిరసనలకు వేదికైన జంతర్ మంతర్ మరోసారి రణక్షేత్రంగా మారడానికి సిద్ధమవుతోంది. గడచిన మూడు వారాలుగా క్రాకోచ్ జనతా పార్టీ(సీజేపీ) తన నిరసనలను జంతర్ మంతర్ వద్ద కొనసాగిస్తుండగా విద్యావేత్త, వాతావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్, మరి కొందరు విద్యార్థులు ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. జమ్మూ కశ్మీరులోని అధికార నేషనల్ కాన్ఫరెన్స్, మహిళల జాతీయ కూటమి కూడా జంతర్ మంతర్‌కు బయల్దేరుతున్నాయి. పార్లమెంట్ సమావేశాలు ముగిసే వరకు అక్కడే నిరసన కొనసాగిస్తామని మహిళల కూటమి స్పష్టం చేస్తోంది. కేద్ర పాలిత ప్రాంతానికి పూర్తి స్థాయి రాష్ట్ర హోదాను పునరుద్ధరించడంలో జరుగుతున్న జాప్యానికి నిరసనగా మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశ రాజధానిలో తాము చేపట్టనున్న చేపట్టనున్న ఆందోళనలో పాల్గొనాలని విపక్ష పార్టీలన్నిటినీ జమ్ము కశ్మీరు ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆహ్వానించడంతో ఢిల్లీలో జమ్మూ కశ్మీరుకు రాష్ట్ర హోదా డిమాండు మార్మోగనున్నది.



# ఆమె భద్రతకు పోలీస్ అక్క కార్యక్రమం

- సూర్యాపేట జిల్లాల్లో పోలీస్ అక్క కార్యక్రమం ప్రారంభించిన సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహా ఐపిఎస్ గారు.

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూలై 13**

తెలంగాణ పోలీసు వినూత్నంగా చేపట్టిన పోలీసు అక్క అనే కార్యక్రమంలో భాగంగా ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయం నందు ఎస్పి నరసింహా ఐపిఎస్ గారి అధ్వర్యంలో మహిళా పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించి పోలీసు అక్క కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమం నందు అన్ని పోలీసు స్టేషన్ ల నుండి పోలీస్ అక్క లు హాజరైనారు. ఈ సందర్భంగా ఎస్పి గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పోలీస్ అధ్వర్యంలో డిజిపి గారు మహిళల, బాలికల, విద్యార్థినుల రక్షణ కోసం పోలీస్ అక్క అనే విశిష్టమైన, వినూత్నమైన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది. సమాజంలో మహిళలకు, పాఠశాలల్లో, కళాశాలల్లో విద్యార్థులకు ధైర్యం కల్పించడం, పోలీసు స్టేషన్ కు వచ్చే మహిళా పిర్యాదుదారులకు, బాధితులకు భరోసా కల్పించడం, స్నేహపూర్వక వాతావరణంలో వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం చేయడం ఈ పోలీస్ అక్క కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. మహిళలు, విద్యార్థినులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండా లేదా భయపడకుండా తమ సమస్యలను ఒక సొంత అక్కతో పంచుకున్నట్లు పోలీసులతో పంచుకునేలా చేయడం అన్నారు. మన సమాజంలో మహిళల, విద్యార్థినుల రక్షణలో, భద్రతలో ఎన్నో మార్పులు, ఎన్నో చట్టాలు ఆదునికరించబడ్డాయి, కొత్త చట్టాలు వచ్చాయి, షీ టీం, బరోసా సెంటర్, సఖీ సెంటర్, ఇలా అనేక రక్షణ విభాగాలు వచ్చాయి, సతీసహగమనం లాంటి పరిస్థితుల నుండి శాస్త్ర సాంకేతిక అవిష్కరణలు చేయడం, చట్టాలను, ప్రభుత్వ పాలనను నడిపించే స్థాయికి మహిళలు ఏదిగారు అన్నారు. మహిళలకు హక్కులను సాధించడంలో ఎందరో మహానుభావులు కృషి చేసినారు. ఇలాంటి సమాజంలో ఇప్పుడు మహిళల, విద్యార్థినుల రక్షణ పోలీసు అక్క బాధ్యత అన్నారు. మహిళల, విద్యార్థినుల రక్షణలో పోలీసు అక్క పటిష్టంగా పని చేయాలని అన్నారు. పోలీసు స్టేషన్ కు వచ్చే బాధితులకు భద్రత, భరోసా కల్పించడం తో పాటుగా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న బాలికల విద్యాలయాలను, కాలనీలోని మహిళా సంఘాలను సందర్శించి మహిళల రక్షణ చట్టాల గురించి, షీ టీం, బరోసా పోలీస్, పోక్సో చట్టాల గురించి అవగాహన కల్పించాలి అన్నారు. నెలలో ఒక రోజు బాలికల హాస్టల్స్ నందు నిద్రించి స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించాలి అన్నారు. పోలీస్ యూనిఫాం ధరించి పోలీస్ అక్క ఆదర్శంగా ఉండాలని కోరారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మహిళా కానిస్టేబుల్‌ను “పోలీస్ అక్క”గా నియమించాం అన్నారు. దీని ద్వారా ఆకతాయిల వేధింపులు, ర్యాగింగ్ మరియు బాల్య వివాహాల వంటి సామాజిక అరిష్టాల నివారణకు ఇది ఎంతో తోడ్పడుతుంది. బాధితుల వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతూ చట్టపరమైన చర్యలు మరియు కౌన్సెలింగ్ అందిస్తారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినులలో ఆత్మస్థైర్యం పెరిగి, తమకు ఏ సమస్య ఎదురైనా తక్షణమే స్పందించే ధైర్యం కల్గుతుంది అన్నారు. సమస్యలు, వేదింపులు ఉంటే డయల్.100, 112 లను సంప్రదించి పోలీసు సేవలు పొందవచ్చు అన్నారు.

# వివాదంలో ఉన్న భూమికి... భూమి పూజ ఎందుకు...!

- సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన... హడావిడి
- సుందరగిరిలో సర్పంచ్ భర్త పాలకవర్గం దౌర్జన్యం...?
- పట్టా భూముల రైతులకు సమయం కావాలని రైతుల కోరారు
- రైతుల అనుమతులు సర్పంచ్ భర్తకు అవసరం లేదా..!

**హుస్నాబాద్ జులై 13 ప్రజాతీర్పు**



చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామం నుండి చెరువుకు వెళ్లే దారిలో పట్టా భూములు కలిగిన రైతుల అనుమతి లేకుండా సీసీ రోడ్డు నిర్మాణం చేసేందుకు సుందరగిరి గ్రామ సర్పంచ్ జంగా శిరీష వెంకటరమణారెడ్డి సీసీ రోడ్డు పనులను సోమవారం ప్రారంభించారు.సీసీ రోడ్డు నిర్మాణానికి రైతుల అనుమతి లేకుండా,గ్రామసభ నిర్వహించకుండానే పాలకవర్గం ద్వారా తీర్మాణం చేయించి దౌర్జన్యంగా రోడ్డు నిర్మాణం చేయడానికి పనులను ప్రారంభం చేశారు.రైతుల పొలాల్లోనుండి తమను సంప్రదించకుండా తమ పట్టా భూములలో పనులను ఎలా చేస్తారు. రైతుల వివరణ గ్రామ రైతులు ఆవేదన ఆవుల సత్యనారాయణ,ఆవుల రవీందర్ పేరున సర్వే నెంబర్ 355బి,ఎలో 5.34 గుంటల వ్యవసాయ భూమిలో గ్రామ సర్పంచ్ జంగ శీరిష భర్త జంగ వెంకట రమణారెడ్డి సుందరగిరి గ్రామం నుండి గ్రామ శివారు పరిధిలో చెరువుకు వెళ్లే దారిలో ఆ పట్టా భూమిలో రైతుల అనుమతి లేకుండా దౌర్జన్యంగా రోడ్డు నిర్మాణం చేసేందుకు తమకు ఉన్న వార్డు మెంబరులతో కలిసి పనులు ప్రారంబించారు.విషయం తెలుసుకుని ప్రశ్నించిన రైతులను గ్రామ సర్పంచ్ భర్త జంగ వెంకటరమణారెడ్డి సర్వాధికారాలను ఉపయోగిస్తూ,అత్యుత్సాహంతో ఈజీఎస్ నిధులు వచ్చాయని దౌర్జన్యంగా జేసీబీ రైతుల భూముల్లో హద్దులను చెరిపివేసి భూమిని చదును చేయించారు,మీరేం చేసుకుంటారో చేసుకోండి అంతా నా ఇష్టం వచ్చినట్లు చేస్తానని బెదిరింపులు పాల్పడుతున్నట్లు రైతులు వాపోతున్నారు.ఈ విషయంపై రైతులు జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో పిర్యాదు చేసినట్లు తెలియజేశారు.సుందరగిరి గ్రామ సర్పంచ్ జంగా శిరీష బదులు తన భర్త గ్రామంలోని, విషయాలు కలగజేసుకొని పెత్తనం చెలాయిస్తున్నారని గ్రామంలో ఆరోపణలు కూడా లేకపోలేదు. ఇప్పటికైనా జిల్లా అధికారులు సతుల బదులు పతులు పెత్తనం చేసే వారికి చెక్ పెట్టాలని గ్రామ రైతులు ప్రజలు ఆరోపిస్తున్నారు.

# భారత్ ఆట మారేనా.. నేడు ఇంగ్లండ్‌తో తొలి వన్డే.. రోకోపై భారీ అంచనాలు



బర్మింగ్‌హామ్ : టీ20 వరల్డ్ కప్ నెగ్గిన తర్వాత వరుసగా రెండు సిరీస్‌ల్లో ఐర్లాండ్, ఇంగ్లండ్ చేతిలో వైట్‌వాష్‌కు గురై తీవ్ర ఒత్తిడిలో ఉన్న భారత్ ఇప్పుడు వన్డే ఫార్మాట్ పోటీకి రెడీ అయింది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్‌తో మంగళవారం జరిగే తొలి పోరులో గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. కొత్త కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ నాయకత్వంలో షార్ట్ ఫార్మాట్‌లో పూర్తిగా తేలిపోయిన భారత్.. వన్డేల్లో అయినా తన ఆటను, రాతను మెరుగు పరుచుకోవాలని చూస్తోంది. ఉపఖండంతో పోలిస్తే పూర్తిగా భిన్నమైన, సవాల్ విసిరే వికెట్లపై జోఫ్రా ఆర్చర్, జోష్ టంగ్ పేస్ దెబ్బకు షార్ట్ ఫార్మాట్‌లో అయ్యర్ అండ్ కో ఆపసోపాలు పడింది. వన్డేల్లోనూ భారత్‌కు వీళ్ల నుంచి ముప్పు తప్పదు. కానీ, వెటరన్ స్టార్స్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీతో పాటు టీ20 సిరీస్‌కు రెస్ట్ తీసుకున్న పేస్ లీడర్ జస్‌ప్రీత్ బుమ్రా చేరిక జట్టులో కొత్త ఉత్సాహాన్ని నింపింది. 'రోకో'తో పాటు ఈ ఫార్మాట్‌లో చెలరేగిపోతున్న కెప్టెన్ శుభ్‌మన్ గిల్, మరో సీనియర్ ఆటగాడు కేఎల్ రాహుల్‌పై జట్టు భారీ అంచనాలు పెట్టుకుంది. టీ20 కెప్టెన్‌గా తేలిపోయినప్పటికీ బ్యాటర్‌గా మెప్పించిన అయ్యర్ కూడా బరిలో ఉండటంతో బ్యాటింగ్ విభాగంలో పెద్దగా సమస్యలు కనిపించడం లేవు. కానీ, బుమ్రా తిరిగి జట్టులోకి వచ్చినప్పటికీ బౌలింగ్ విభాగానికి సవాళ్లు తప్పేలా లేవు. సొంతగడ్డపై అఫ్గానిస్థాన్‌పై సత్తా చాటిన కొత్త పేసర్ గుర్నూర్ బ్రార్‌కు ఇంగ్లండ్ పరిస్థితుల్లో ఏమేరకు రాణిస్తాడన్నది ఆసక్తికరం. లెఫ్టార్మ్ పేసర్ అర్ష్‌దీప్ తన బౌలింగ్‌లో మరింత వైవిధ్యం చూపెట్టాల్సిన అవసరం ఉంది. హార్దిక్ పాండ్యా, నితీశ్ రెడ్డి గైర్హాజరీలో శివమ్ దూబే నాలుగో పేసర్‌గా బరిలోకి దిగనున్నాడు. ఇక, టీ20 సిరీస్‌లో సుందర్, అక్షర్ పటేల్ బ్యాట్, బాల్‌తో పూర్తిగా విఫలమవడం ఆందోళన కలిగిస్తోంది. చైనామన్ స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్‌పై ఎక్కువ భారం పడనుంది. మరోవైపు టీ20 సిరీస్ గెలుపు జోరును వన్డేల్లోనూ కొనసాగించాలని ఆతిథ్య జట్టు భావిస్తోంది. కెప్టెన్ బ్రూక్, బట్లర్, బెథెల్ సూపర్ ఫామ్‌లో ఉండగా.. వెటరన్ బ్యాటర్ జో రూట్ చేరికతో బ్యాటింగ్ విభాగం మరింత బలోపేతం అయింది. అయితే, జనవరిలో శ్రీలంక టూర్ తర్వాత ఇంగ్లిష్ టీమ్ వన్డే ఫార్మాట్ ఆడకపోవడం భారత్‌కు కాస్త కలిసొచ్చే అంశం.




## లార్డ్స్‌లో కొత్త చరిత్ర.. ఏకైక టెస్టులో భారత్ రికార్డు విజయం

### 270 రన్స్ తేడాతో ఇంగ్లండ్ చిత్తు

లండన్ : క్రికెట్ పుట్టినిల్లు లార్డ్స్‌లో జరిగిన చరిత్రాత్మక టెస్టులో భారత అమ్మాయిలు అదరగొట్టారు. 142 ఏండ్ల సుదీర్ఘ చరిత్రలో తొలిసారి మహిళల టెస్టుకు ఆతిథ్యమిచ్చిన లార్డ్స్‌లో ఇంగ్లండ్‌ను 270 పరుగుల భారీ తేడాతో ఓడించి రికార్డు విజయాన్ని నమోదుచేశారు. భారత్ నిర్దేశించిన 457 పరుగుల ఛేదనలో ఇంగ్లిష్ జట్టు 186 పరుగులకే కుప్పకూలి ఘోర పరాభవాన్ని మూటగట్టుకుంది. రెండువారాల క్రితమే ఇదే వేదికపై ఆస్ట్రేలియా చేతిలో టీ20 ప్రపంచకప్ ఫైనల్ ఓడిన ఆతిథ్య జట్టుకు ఇది మరో షాక్. సోమవారం, ఆట ఆఖరిరోజు సోఫీ ఎకిల్‌స్టోన్ (50) కొద్దిసేపు పోరాడగా మిగిలిన బ్యాటర్లు చేతులెత్తేయడంతో ఆ జట్టు కథ లంచ్‌లోపే ముగిసింది. స్నేహ్ రాణా (4/42) నాలుగు వికెట్లు పడగొట్టగా సయాలి సత్ఘారే (2/24), క్రాంతి గౌడ్ (2/54), దీప్తి శర్మ (2/36) తలా రెండు వికెట్లు తీసి భారత్‌కు చరిత్రాత్మక విజయాన్ని అందించారు. తొలి ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లతో విజృంభించి సెకండ్ ఇన్నింగ్స్‌లోనూ ఇంగ్లండ్ టాపార్డర్ పనిపట్టిన క్రాంతికి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.

## ఫ్రాన్స్‌ను ఆపతరమా.. నేడు స్పెయిన్‌తో సెమీఫైనల్

- ఎంబాపె, యమాల్‌పై అందరి దృష్టి
- అ. రా. 12.30 నుంచి యునైట్ 8 స్పోర్ట్స్ , జీ5లో లైవ్



సాకర్ ప్రపంచాన్ని ఉర్రూతలూగిస్తున్న ఫిఫా ప్రపంచకప్‌లో అత్యంత కీలక ఘట్టం ఆసన్నమైంది. 48 జట్లతో మొదలైన టోర్నీలో మిగిలిన నాలుగు జట్లు సెమీస్ సమరానికి రెడీ అయ్యాయి. మంగళవారం అర్ధరాత్రి జరిగే తొలి సెమీస్‌లో బలమైన ఫ్రాన్స్, స్పెయిన్ తలపడనున్నాయి. రెండుసార్లు ప్రపంచ చాంపియన్‌గా నిలిచిన ఫ్రాన్స్.. యూరోపియన్ చాంప్ స్పెయిన్ ను ఢీకొట్టనుండటంతో ఈ మ్యాచ్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా ఫ్రాన్స్ స్టార్ స్ట్రైకర్ కిలియన్ ఎంబాపె, స్పెయిన్ యువ సంచలనం లామిన్ యమాల్ మధ్య పోరు అభిమానులకు అసలైన మజా అందించనుంది. గత ఎడిషన్‌లో కొద్దిలో ట్రోఫీ చేజార్చుకున్న ఫ్రాన్స్ ఈసారి ఎలాగైనా కప్పు నెగ్గాలన్న కసితో అసాధారణ ఆటతీరును కనబరుస్తోంది. ఆ జట్టు ఎటాకింగ్ విభాగం అద్భుత ఫామ్‌లో ఉంది. కెప్టెన్ ఎంబాపె ఐదు మ్యాచ్‌ల్లోనే 8 గోల్స్ సాధించి గోల్డెన్ బూట్ రేసులో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఉస్మాన్ డెంబెలే 5 గోల్స్ సాధించగా, మైఖేల్ ఒలిసే ఐదు అసిస్టలతో రాణించాడు. ఈ మ్యాచ్‌లో గెలిస్తే వరుసగా మూడుసార్లు ఫైనల్ చేరిన రెండో యూరోపియన్ జట్టుగా ఫ్రాన్స్ రికార్డు సృష్టిస్తుంది. మరోవైపు, స్పెయిన్ బలమైన డిఫెన్స్, కంట్రోల్‌తో కూడిన ఆటతీరుతో దూసుకుపోతోంది. ఈ టోర్నీలో ఒకే ఒక్క గోల్ క్వార్టర్స్‌లో బెల్జియంకు ఇచ్చుకుంది. రోడ్రి, పెడ్రి, డాని ఓల్మో వంటి ఆటగాళ్లతో మిడ్‌ఫీల్డ్ బలంగా కనిపిస్తోంది.



## ఏంటీ.. సాయి పల్లవి ఆ సూపర్ హిట్ సినిమాను మిస్ చేసుకుందా..!! హీరో ఎవరో తెలిస్తే షాక్ అవుతారు

అందాల భామ సాయి పల్లవి గురించి ఆమె క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తెలుగులో ఈ ముద్దుగుమ్మ చేసింది తక్కువ సినిమాలే అయినా విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ సొంతం చేసుకుంది. సాయి పల్లవి ఆచితూచి అడుగులేస్తూ సినిమాలు ఎంచుకుంటుంది. లేడీ పవర్ స్టార్ సాయి పల్లవి.. ఈ అందాల భామలు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న క్రేజే వేరు. స్టార్ హీరోలకు సమానంగా ఫ్యాన్ బేస్ సొంతం చేసుకుంది సాయి పల్లవి. ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ. స్కిన్ షోకు దూరంగా ఉంటూ ప్రేక్షకుల మనసులను దోచేసింది సాయి పల్లవి. ఇప్పుడున్న హీరోయిన్స్ అందరూ గ్లామర్ షోతో ఆకట్టుకుంటున్నారు.. కానీ సాయి పల్లవి అలాంటి వాటి జోలికి పోకుండా నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలు చేసుకుంటూ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. కుర్రాలందరూ సాయి పల్లవి లాంటి లవర్ మనకు ఉండాలని అనుకుంటుంటారు.



## కృష్ణ మనవడు అదరగొట్టాడుగా.. ఆకట్టుకుంటున్న శ్రీనివాస మంగాపురం ట్రైలర్

సూపర్‌స్టార్ కృష్ణ మనవడు, మహేష్ బాబు అన్న కుమారుడు జై కృష్ణ ఘట్టమనేని 'శ్రీనివాస మంగాపురం' చిత్రంతో హీరోగా ప్రేక్షకులకు పరిచయం కాబోతున్నారు. ప్రముఖ దర్శకుడు అజయ్ భూపతి ఈ ప్రాజెక్ట్‌కు దర్శకత్వం వహించారు. బాలీవుడ్ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా థడాని ఈ చిత్రంతో కథానాయికగా తెలుగు చిత్రసీమలోకి అరంగేట్రం చేస్తోంది. సీనియర్ నటుడు డాక్టర్ మోహన్ బాబు విలన్ పాత్రలో నటిస్తున్నారు. పి. కిరణ్ నిర్మించి, అశ్విని దత్ సమర్పిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు వున్నాయి. ప్రతి అప్‌డేట్‌కు గొప్ప స్పందన లభిస్తోంది. తాజాగా నిర్మాతలు ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. శ్రీనుకు మంగా అంటే ప్రాణం. మొదట అతని ప్రేమను అంగీకరించని మంగా, అతని నిజమైన ప్రేమను చూసి చివరకు ప్రేమలో పడుతుంది. ఇద్దరి ప్రేమ అందంగా సాగుతున్న సమయంలో బళ్లారి రాజు వెంకటప్పయ్య నాయుడు వారి జీవితాల్లోకి వస్తాడు. వారి ప్రేమకు అతడే అతిపెద్ద అడ్డంకిగా మారతాడు. ఆ తర్వాత ఏం జరిగింది? వారి ప్రేమ గెలిచిందా? అనేదే సినిమా కథ. ప్రేమ కథలను తనదైన శైలిలో తెరకెక్కించే దర్శకుడు అజయ్ భూపతి, ఈ చిత్రాన్ని ప్రేమ, యాక్షన్, బలమైన భావోద్వేగాలతో కూడిన రొమాంటిక్ యాక్షన్ డ్రామాగా అద్భుతంగా రూపొందించారు. ట్రైలర్ సినిమా అసలు కాన్సెప్ట్‌ను ఆసక్తికరంగా పరిచయం చేస్తూ, కథపై మరింత ఆసక్తిని పెంచుతోంది.



## ప్రజలకు అందుబాటులో ఉండాలి.. ఫిర్యాదులు, కేసులు పెండింగ్ ఉండొద్దు:

- సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్.
- సూర్యాపేట డివిజన్ స్థాయి అధికారులతో నెలవారీ సమీక్షా సమావేశం.
- నేరాల అదుపునకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలి.
- సిబ్బంది పనితీరుపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని డీఎస్పీ, సీఐలకు ఆదేశం.

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూలై 13**

సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు ఈరోజు సూర్యాపేట డివిజన్ స్థాయి పోలీసు అధికారుల నెలవారి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గత నెలలో నమోదైన కేసుల తీరుతెన్నులు, పోలీసు దర్యాప్తు మరియు కేసుల పురోగతి స్థితిగతులను సమీక్షించారు. ఈ సమావేశంలో ఎస్పీ గారు మాట్లాడుతూ, పోలీసు అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి పని చేయాలని స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజా ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని, కేసులు ఏమాత్రం పెండింగ్‌లో ఉండొద్దు అని అధికారులను ఆదేశించారు. నేరాల అదుపునకు సాంకేతిక పద్ధతులను ఉపయోగించాలని, క్షేత్రస్థాయిలో సమాచారం ఇచ్చే వనరులను మరింత అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. సమాజంలో నేరాల నియంత్రణకు ప్రజల్లో విస్తృత చైతన్యం కల్పించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు. డీఎస్పీలు, సీఐలు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్ల పనితీరుపై, సిబ్బంది విధి నిర్వహణపై నిరంతర క్షేత్ర స్థాయి పర్యవేక్షణ ఉంచాలని, సిబ్బందిని ఎప్పటికప్పుడు మోటివేషన్ చేస్తూ ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, డిసిఆర్బీ డీఎస్పీ రవి, డీఎస్పీ ప్రసన్న కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ మగ్దూం అలీ, సీఐ లు వెంకటయ్య, నాగేశ్వరరావు, ఉపేందర్ రావు, జిల్లాలోని ఎస్సైలు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## పిల్లలందరికి నట్టల నివారణ మాత్రలు వేయించాలి

### వైద్యాధికారిని జీవనజ్యోతి

**(వెగ్గళం రాధాకిషన్ రాధాకిషన్ ఇల్లంతకుంట)జులై 13**

మండల కేంద్రంలోని వాణి నికేతన్ హైస్కూల్లో నట్టల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల కడుపులో నట్టలు ఉండటం వల్ల ఆకలి మందగిస్తుందని, రక్తం తక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. నట్టల నివారణ మాత్రలు వేసుకోవడం ద్వారా పిల్లలకు కడుపునొప్పి తగ్గుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి, పీహెచ్ ఎన్ విమల, హెచ్ ఇ ఓ వెంకటరమణ, హెల్త్ సూపర్వైజర్ జవహర్, ప్రిన్సిపాల్ శ్రీనిధి, ఏఎన్ఎంలు సుహాసిని, స్వప్న, ఆశా కార్యకర్తలు లక్ష్మీ, అనంతలక్ష్మి లతోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సకల కళా సమ్మేళనం ఎక్సలెన్స్ అవార్డు మూడోసారి అందుకున్న కోలా రవీందర్ ముదిరాజ్

**కుత్బుల్లాపూర్: జులై 13 (ప్రజా తీర్పు )**




కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సూరారంకు చెందిన పర్యావరణ పరిరక్షకుడు కోలా రవీందర్ ముదిరాజ్ ఈ ఏడాది తన మూడో అవార్డుగా సకల కళా సమ్మేళనం ఎక్సలెన్స్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ, వరుసగా మూడో అవార్డు అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఈ ప్రతిష్ఠాత్మక అవార్డుకు ఎంపిక చేసిన నిర్వాహకులకు, పెద్దలకు మరియు తనను ఎప్పటికప్పుడు ప్రోత్సహిస్తున్న ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తాను ఒకవైపు తన తల్లిదండ్రుల పేరుతో పేదలకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూనే, మరోవైపు పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నానని చెప్పారు. ప్రజా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు లిఖితపూర్వకంగా ఫిర్యాదులు అందజేస్తూ, పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. భవిష్యత్తులో కూడా సమాజ సేవ, పర్యావరణ పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత అంకితభావంతో పనిచేస్తానని కోలా రవీందర్ ముదిరాజ్ పేర్కొన్నారు.

## సీఎస్‌కేకు ఫ్లెమింగ్ వీడ్కోలు.. రెండు దశాబ్దాల బంధానికి తెర



ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌ను అత్యుత్తమ జట్లలో ఒకటిగా నిలపడంలో కీలకపాత్ర పోషించిన ఆ టీమ్ హెడ్‌కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ తన బాధ్యతల నుంచి తప్పుకున్నాడు. 18 ఏండ్లుగా చెన్నైకి హెడ్‌కోచ్‌గా సేవలందిస్తున్న ఈ న్యూజిలాండ్ మాజీ సారథి.. 2008 సీజన్‌లో ప్లేయర్‌గా చేరాడు ఆ మరుసటి సీజన్ నుంచి ఈ ఏడాది మేలో ముగిసిన 2026 ఎడిషన్ దాకా నిరాటంకంగా ఆ బాధ్యతలు నిర్వర్తించాడు. ఫ్లెమింగ్ హయాంలో సీఎస్‌కే.. ఐపీఎల్‌లో పదిసార్లు ఫైనల్స్ ఆడి ఐదు టైటిళ్లు గెలిచింది.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020